


మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. షేర్, సబ్‌స్క్రైబ్, లైక్.



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 11 | సంచిక 86 | కర్నూలు | బుధవారం 06-05-2026

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi




# కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

## రూ. 1.52 లక్షల కోట్లతో అభివృద్ధి పథకాలకు గ్రీన్ సిగ్నల్



న్యూఢిల్లీ, మే 5 (శ్రీచక్ర) : దేశాభివృద్ధిని పరుగులు పెట్టించే దిశగా కేంద్ర క్యాబినెట్ ఇవాళ సంచలన నిర్ణయాలు తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో పలు కీలక ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలకు ఆమోదం తెలుపుతూ దాదాపు రూ. 1,52,702 కోట్ల నిధులను మంజూరు చేసింది. మౌలిక సదుపాయాలు, వ్యవసాయం, సెమీకండక్టర్ రంగాలకు ఈ నిధులను కేటాయించారు.

**వ్యవసాయ రంగానికి పెద్దపీట :** రైతుల సంక్షేమమే ధ్యేయంగా కేంద్రం భారీ కేటాయింపులు చేసింది. చెరుకు రైతులకు తీపి కబురు అందించింది. 2026-27 సంవత్సరానికి గాను చెరుకు 'ఫెయిర్ అండ్ రెమ్యునరేటివ్ ప్రైస్' (ఈఖీఖ) కోసం ఏకంగా రూ. 1 లక్ష కోట్లను కేటాయించింది. కాటన్ మిషన్.. పత్తి ఉత్పాదకతను పెంచేందుకు 'మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ' కింద రూ. 5,659 కోట్లు మంజూరు చేసింది.

**సెమీకండక్టర్ హబ్‌గా భారత్ :** టెక్నాలజీ రంగంలో స్వయం సమృద్ధి సాధించేందుకు సెమీకండక్టర్ యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు ప్రకటించింది. క్రిస్టల్ మ్యాట్రిక్స్ లిమిటెడ్.. సెమీకండక్టర్ యూనిట్ ఏర్పాటు కోసంఈ సంస్థకు రూ. 3,068 కోట్లు కేటాయించారు. సుచి సెమికాన్ ప్రైవేట్ లిమిటెడ్.. మరో యూనిట్ కోసం రూ. 868 కోట్లు మంజూరు చేశారు.

రైల్వే కనెక్టివిటీ విస్తరణ : రైల్వే నెట్‌వర్క్‌ను బలోపేతం చేసేందుకు మూడు కీలక మార్గాల్లో 3వ, 4వ లైన్ల నిర్మాణానికి ఆమోదం తెలిపారు. నగద - మథుర రైల్వే లైన్ నిర్మాణానికి రూ. 16,403 కోట్లు, గుంతకల్ - వాడి లైన్ నిర్మాణానికి రూ. 4,758 కోట్లు కేటాయించారు. ఇది తెలుగు రాష్ట్రాల ప్రయాణికులకు ఎంతో మేలు చేకూరుస్తుంది. బుర్హ్వాల్ - సీతాపూర్ రైల్వే లైన్‌కు రూ. 2,276 కోట్లు కేటాయించారు. వీటితోపాటు మరికొన్ని ఇతర కీలక నిర్ణయాలను కేంద్ర క్యాబినెట్ తీసుకుంది. మద్దతునిచ్చేలా ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారంటీ స్కీమ్ కోసం రూ. 18,100 కోట్లు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. షిప్పింగ్ రంగం.. వడినర్‌లో ఓడల మరమ్మత్తుల సౌకర్యాల అభివృద్ధికి రూ. 1,570 కోట్లు కేటాయించారు. సుప్రీంకోర్టు బలోపేతం.. అత్యున్నత న్యాయస్థానం పనితీరును మరింత మెరుగుపరచడానికి, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి ఒక కీలక విధాన నిర్ణయాన్ని క్యాబినెట్ ఆమోదించింది. దీంతోపాటు, సుప్రీంకోర్టులో మరో నలుగురు న్యాయమూర్తులను పెంచడానికి కూడా కేంద్రం ఆమోదం తెలిపింది. దీంతో దేశ అత్యున్నత న్యాయస్థానంలో జడ్జిల సంఖ్య 33 నుంచి 37కు చేరుతుంది. ఈ భారీ కేటాయింపులు దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా, భారీగా ఉద్యోగ అవకాశాలను కల్పిస్తాయని కేంద్రం ఆశాభావం వ్యక్తం చేసింది.

రైల్వేజోన్ ఏర్పాటుపై.....

# సీఎం చంద్రబాబు హర్షం






అమరావతి,మే5 విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు చేస్తూ గెజిట్‌ను విడుదల చేయడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ రైల్వే జోన్ ఏర్పాటు ద్వారా ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిందని తెలిపారు. మంగళవారం విశాఖపట్నం రైల్వే జోన్ ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వ గెజిట్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా స్పందించారు. ఏపీ విజ్ఞప్తిని మన్నించి చరిత్రాత్మక గెజిట్‌ను విడుదల చేసిన ప్రధాని నరేంద్ర మోదీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ధన్యవాదాలు తెలియ జేస్తున్నట్లు చెప్పారు. 2026, జూన్ 1వ తేదీ నుంచి విశాఖపట్నం కేంద్రంగా జోన్ అధికారిక కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయని సీఎం చంద్రబాబు వివరించారు. వాల్తేరు డివిజన్ పునర్వ్యవస్థీకరణలో భాగంగా పలాస - ఇచ్ఛాపురం వంటి కీలక సెక్షన్లను విశాఖ డివిజన్‌లో విలీనం చేయడం ద్వారా ఉత్తరాంధ్ర రవాణా రంగం ముఖచిత్రాన్ని మారుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతనంగా ఏర్పాటైన విశాఖపట్నం డివిజన్, రాయగడ డివిజన్‌ల మధ్య సమన్వయంతో రైల్వే వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఏపీ సీఎం ఆకాంక్షించారు. రాష్ట్రాభివృద్ధికి.. ప్రత్యేకించి ఉత్తరాంధ్ర పారిశ్రామిక వృద్ధికి ఈ రైల్వే జోన్ ఏర్పాటు దోహద పడుతుందని సీఎం చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. ఇదిలావుంటే విశాఖ రైల్వేజోన్ ఏర్పాటు రాష్ట్ర ప్రగతిపై కూటమి ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమని ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు అన్నారు. కొత్త రైల్వేజోన్‌తో రైళ్ల సంఖ్య పెరిగి కనెక్టివిటీ పెరుగుతుందన్నారు. రాయగడ డివిజన్ పరిధిలోకి కేకేలైన్ వెళ్లినా ఎలాంటి నష్టం ఉండదని తెలిపారు

# ఇండస్ట్రీలో విషాదం..

## నిర్మాత ఆర్. బి. చౌదరి మృతి



హైదరాబాద్, మే 5 (శ్రీచక్ర) : సినీ ఇండస్ట్రీలో తీవ్ర విషాదం చోటు చేసుకొంది. సూపర్ గుడ్ ఫిల్మ్స్ అధినేత, తమిళ్ హీరో జీవా తండ్రి ఆర్. బి.చౌదరి మరణించారు. కొద్దిసేపటి క్రితమే ఉదయ్ పూర్ లో జరిగిన ఒక రోడ్డుప్రమాదంలోఆయన మృతి చెందారు. దీంతోఒక్కసారిగాఇండస్ట్రీ దిగ్భ్రాంతికి గురైంది.ఆర్. బి. చౌదరి పూర్తిపేరు.. రతన్‌లాల్ భగత్ రామ్ చౌదరి.ఆయనఇండస్ట్రీలోకిరాక ముందు ఉక్కు ఎగుమతులు, ఆభరణాల పరిశ్రమలో పనిచేశారు. 1989 లో ఆర్. బి. చౌదరి ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు.మలయాళంలోపలు సినిమాలుచేశాక.. సూపర్ గుడ్ ఫిల్మ్స్ బ్యానర్ ను స్థాపించితెలుగు,తమిళ్, మలయాళ భాషల్లో దాదాపు 99 సినిమాలను నిర్మించారు. ప్రస్తుతం సూపర్ గుడ్ ఫిల్మ్స్ లో 100 వ సినిమాగా మకుటం తెరకెక్కుతోంది. విశాల్ హీరోగా నటిస్తోన్న ఈ చిత్రం సెట్స్ పై ఉంది. సినిమాటికెట్స్‌ముఖ్యంగా తెలుగులో సూపర్ గుడ్ ఫిల్మ్స్ .. ఎన్నో మంచి విజయాలను అందించింది. పుదువసంతం సినిమాను తెలుగులో నవ వసంతం అనే పేరుతో రిలీజ్ చేశారు. ఆ సినిమా తోనే ఆర్. బి. చౌదరి టాలీవుడ్ కి ఎంటర్ అయ్యారు. ఆ తరువాత సుస్వాగతం, సూర్యవంశం, రాజా, శీను, నువ్వు వస్తావని, సింహరాశి, నిన్నే ప్రేమిస్తా, సంక్రాంతి, అందాల రాముడు, అన్నవరం, తరుణ్ నవ వసంతం, రచ్చ, గోరింటాకు, ఇష్క్, గాడ్ ఫాదర్ లాంటి సినిమాలను నిర్మించారు.ఆర్. బి. చౌదరికి నలుగురు కుమారులు. సురేష్, జీవన్, జితన్ రమేష్, జీవా. సురేష్.. తండ్రిలానే నిర్మాతగా మారి సినిమాలు నిర్మిస్తున్నాడు. జీవన్.. తండ్రి వ్యాపారాలను చూసుకుంటున్నాడు. రమేష్.. 2010 లో విద్యార్థి అనే సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. ఆశించిన విజయం దక్కక ప్రస్తుతం సోదరుడితో కలిసి బిజినెస్ చేస్తున్నాడు. చివరి కుమారుడు జీవా.. కోలీవుడ్ లో స్టార్ హీరోగా కొనసాగుతోన్నాడు. ఆర్. బి. చౌదరి మరణించారు అన్న వార్త తెలియడంతో సినీ ప్రముఖులు సోషల్ మీడియా ద్వారా సంతాపం వ్యక్తం చేస్తోన్నారు




చెన్నై:మే 5 (శ్రీచక్ర) తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఏకైక పెద్ద పార్టీగా నిలిచిన తమిళగ వెట్రి కళగం పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహకాలు చేస్తోంది. పార్టీ అధినేత విజయ్ శాసనసభాపక్ష నేతగా ఎన్నిక కావడంతో ఈనెల 7నకొత్త ముఖ్యమంత్రిగాప్రమాణస్వీకారం చేయనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. చెన్నైలోనిజవహర్‌లాల్‌నెహ్రూఇండోర్ స్టేడియంలో ప్రమాణస్వీకర కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నాయి.తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే అనూహ్యంగా 108 స్థానాల్లో విజయం సాధించినప్పటికీ ప్రభుత్వం ఏర్పాటుఅవసరమైన మ్యాజిక్ ఫిగర్ 118 సీట్లను దక్కించుకోలేకపోయింది. మెజారిటీకి మరో 10 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం ఉంది. టీవీకే సారథ్యంలోని ప్రభుత్వానికి మద్దతిచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ సుముఖంగా ఉందని వినిపిస్తోం ది. వామపక్ష పార్టీలు సైతం టీవీకే నేతలతో సంప్రదింపులు సాగించనున్నట్టు చెబుతున్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్-5, వీసీకే-2, సీపీఐ-2, సీపీఎం-2 సీట్లు గెలుచుకున్నాయి. ఐయూఎంఎల్, డీఎండీకే, పీఎంకే పార్టీలను నుంచి కూడా టీవీకేకు మద్దతు లభించే ఆహ్వానించాల్సిందిగాగవర్నర్‌రాజేంద్రఅర్లేకర్‌కు విజయ్ మంగళవారంనాడు లేఖరాసినట్టు తెలుస్తోంది. మెజారిటీ నిరూపించుకునేందుకు రెండు వారాలు గడువివ్వాలని ఆ లేఖలో కోరినట్టు సమాచారం. తన పదవికి రాజీనామా చేశారు. గవర్నర్‌ను కలిసి రాజీనామా పత్రాన్ని సమర్పించారు. ఆమోదించారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యేంత వరకూ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని స్టాలిన్‌ను గవర్నర్ కోరారు.

# ఉపరితల ద్రోణితో పిడుగులతో కూడిన వర్షాలు

## తెలుగు రాష్ట్రాలకు వర్ష హెచ్చరిక



విశాఖపట్టణం,మే5 (శ్రీచక్ర) తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణశాఖ కీలక హెచ్చరిక జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో రాబోయే మూడు రోజుల పాటు పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. తెలంగాణ, రాయలసీమ, తమిళనాడు మీదుగా కొమోరిన్ ప్రాంతం వరకు ఉపరితల ద్రోణి కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు. ఈ పరిస్థితుల ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, అంబేద్కర్ కోనసీమ, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశముందని అంచనా వేశారు. అదేవిధంగా తిరుపతి, చిత్తూరు, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. పిడుగుపాటు ప్రమాదం ఉన్నందున ఉరుములు, మెరుపులు సంభవించే సమయంలో చెట్ల కింద ఆశ్రయం తీసుకోకూడదని ప్రజలకు సూచించారు. క సోమవారం ప్రకాశం, పార్వతీపురం మన్యం, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో ఇప్పటికే వర్షాలు కురిశాయి. కొన్ని ప్రాంతాల్లో గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచి, పిడుగులు పడినట్లు సమాచారం. రాష్ట్రంలో ఒకవైపు వర్షాలు కురుస్తుండగా, మరోవైపు వేడి కూడా కొనసాగుతోంది. కృష్ణా జిల్లాలో 43.9 డిగ్రీల సెల్సియస్ గరిష్ట ఉష్ణోగ్రత నమోదవగా, అనేక మండలాల్లో41డిగ్రీలకు పైగాఉష్ణోగ్రతలునమోదయ్యాయి. తెలంగాణలో కూడా అకాల వర్షాలు కొనసాగుతున్నాయి. సోమవారం పలు జిల్లాల్లో వడగళ్ల వాన కురిసి నష్టం కలిగించింది. రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల పాటు వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణశాఖ తెలిపింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశముండడంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

## దిగ్గజ నిర్మాత ఆర్‌బీ చౌదరి మరణం.. సంతాపం తెలిపిన పవన్, లోకేశ్



అమరావతి, మే 5 (శ్రీచక్ర) : దిగ్గజ నిర్మాత ఆర్‌బీ చౌదరి మరణంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌గ్భ్రాంతి వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదంలో ఆయన చనిపోయారన్న వార్తను నమ్మలేకపోతున్నానని అన్నారు. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి పవన్ తరపున డిప్యూటీ సీఎంఒ ఆఫీస్ మంగళవారం ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టింది. ఆ పోస్టులో.. 'ప్రముఖ నిర్మాత, సూపర్ గుడ్ ఫిల్మ్స్ అధినేత ఆర్‌బీ చౌదరి అకాల మరణం నన్నుగ్భ్రాంతికి గురిచేసింది. రాజస్థాన్‌లోని ఉదయపూర్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన కన్నుమూశారన్న వార్తను నేను నమ్మలేకపోతున్నాను'..'ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను. నేను నటించిన 'సుస్వాగతం' చిత్రానికి ఆయనే నిర్మాత. 'అన్నవరం' సినిమాలో ఆయన చూపించిన చెల్లెలి సెంటిమెంట్ కుటుంబ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమలలో నిర్మాతగా ఆయనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఆర్‌బీ చౌదరి కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను' అని ఉంది.

**ఆర్‌బీ చౌదరి మరణం బాధాకరం.. :** ఆర్‌బీ చౌదరి అకాల మరణంపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఆయన మృతి సినీ పరిశ్రమకు తీరని లోటన్నారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో మంగళవారం ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'ప్రముఖ నిర్మాత ఆర్‌బీ చౌదరి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం చాలా బాధాకరం. వారి దివ్యస్మృతికి నివాళులు అర్పిస్తున్నాను.

## కేజ్రీవాల్ కేసులో ఢిల్లీ హైకోర్టు కీలక నిర్ణయం

న్యూఢిల్లీ, మే 5 (శ్రీచక్ర) ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కేసులో ఢిల్లీ హైకోర్టు మంగళవారం కీలక నిర్ణయం తీసుకుంది. కేజ్రీవాల్ తరపున వాదనలు వినిపించేందుకు ముగ్గురు సీనియర్ అమికస్ క్యూరీలను ఢిల్లీ హైకోర్టు నియమించింది. నిందితులు విచారణకు సహకరించకపోయినా న్యాయ ప్రక్రియ ఆగదని ఈ సందర్భంగా ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది.నిందితులు తమ వాదనలు వినిపించడానికి నిరాకరించినప్పుడు.. కోర్టుకు సహాయం చేయడానికి నిష్పాక్షిక న్యాయవాదుల నియామకం చేస్తుందని కోర్టు వివరించింది. అమికస్ క్యూరీల నియామకం తర్వాతే సీబీఐ పిటిషన్‌పై ధర్మాసనం విచారణ జరపనుంది. మద్యం పాలసీ కేసులో ట్రయల్ కోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాలు చేస్తూ సీబీఐ దాఖలు చేసిన పిటిషన్‌పై ఉత్కంఠ కొనసాగుతుంది.ఈ కేసు విచారణలో జడ్జి పక్షపాతంగా్ల మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా ఆరోపించారు. దీంతో ఈ కేసు విచారణకు హాజరుకాకూడదని వారిద్దరు నిర్ణయించారు. ఆ క్రమంలో జస్టిస్ స్వర్ణ కాంత్ శర్మ బెంచ్‌ను వీరు బహిష్కరించిన విషయం విదితమే

# సంపాదకీయం

## ఎల్ నినో సూపర్ ఎల్ నినోగా ఎందుకు మారుతోందా...

ఈసారి ప్రకృతి తన వికృత రూపాన్ని ప్రదర్శించబోతోంది. 2026లో దేశం నిప్పుల కొలిమిలా మారుతోంది. రాబోయే రోజుల్లో ఆహార కొరత సామాన్యుడిని వేధించబోతోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సూపర్ ఎల్ నినో కేవలం వాతావరణ మార్పు మాత్రమే కాదని దేశ ఆర్థిక వ్యవస్థను, సామాన్యుడి జీవనాన్ని అతలాకుతలం చేయగల శక్తి ఉంది. ఎల్ నినో అనేది పసిఫిక్ మహాసముద్రంలో సంభవించే ఒక అసాధారణ వాతావరణ పరిస్థితి. సాధారణంగా పసిఫిక్ మహాసముద్రం తూర్పు, మధ్య భాగాలలో నీటి ఉష్ణోగ్రతలు పెరగడాన్ని ఎల్ నినో అని పిలుస్తారు. సాధారణం పరిస్థితుల్లో భూమధ్యరేఖ వెంబడి వీచే ట్రేడ్ విండ్స్ వేడి నీటిని ఆసియా వైపు నెట్టివేస్తాయి. కానీ ఎల్ నినో సమయంలో ఈ పవనాలు బలహీనపడతాయి. దీని వల్ల వేడి నీరు వెనక్కి అమెరికా తీరం వైపు వెళ్తుంది. ఈ మార్పుల వల్ల ప్రపంచ వ్యాప్తంగా వాతావరణ సమతుల్యత దెబ్బతింటుంది. ఫలితంగా ఒక చోట అతివృష్టి మరోచోట తీవ్రమైన కరవు ఏర్పడుతుంది. వాతావరణ నిపుణుల అంచనా ప్రకారం, 2026లో ఏర్పడబోయే ఎల్ నినో గత 140 ఏళ్లలో అత్యంత శక్తివంతమైనదిగా ఉండబోతోంది. యూర్‌కు చెందిన అధునాతన వాతావరణ నమూనాలు దీనిని మెగా ఎల్ నినోగా అభివర్ణిస్తున్నారు. సముద్ర మట్టం ఉష్ణోగ్రతలుగా సాధారణం కంటే చాలా ఎక్కువగా పెరగడం వల్ల దీని ప్రభావం కూడా అంతే తీవ్రంగా ఉండబోతోంది. ఇది 1877 నాటి భయంకరమైన కరవు పరిస్థితులను గుర్తుకు తెచ్చే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. భారత్ దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తుంది. దేశంలోని దాదాపు 51 శాతం వ్యవసాయ పనులు వర్షంపై ఆధారపడి ఉన్నాయి. సూపర్ ఎల్ నో ప్రభావంతో 2026లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉంది. వర్షాలు సరిగా లేకుంటే పంట దిగుబడి తగ్గి, రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటారు. ఈ ఏడాది ఉష్ణోగ్రతలు సరికొత్త రికార్డులను సృష్టించే ప్రమాదం ఉంది. ముఖ్యంగా తూర్పు, వాయవ్య, దక్షిణ భారత్‌లో సాధారణం కంటే ఎక్కువ వడగాల్పులు వీయవచ్చు. కేవలం పగటిపూట మాత్రమ కాదు, రాత్రి ఉష్ణోగ్రతలు కూడా అధికంగా ఉండటం వల్ల మానవ శరీరం చల్లబడే అవకాశం దొరకదు. ఇది ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది. పంట ఉత్పత్తి తగ్గడం వల్ల ఆహార పదార్థాల ధరలు ఆకాశాన్ని తాకవచ్చు. సాధారణ ఎల్ నినో సమయాల్లోనే ఆహార ధరలు 5 శాతం వరకు పెరుగుతాయి. సూపర్ ఎల్ నినో వస్తే మాత్రం ఈ పెరుగుదల మరింత ఎక్కువగా ఉండే ప్రమాదం ఉంది. ఇది సామాన్యుడిపై మోయలేని భారాన్ని మోపుతుంది. చెట్లు స్థానిక ఉష్ణోగ్రతను 12 డిగ్రీల వరకు తగ్గించ గలవు. కాబట్టి ఉన్న చెట్లను కాపాడుకోవడంతోపాటు కొత్త మొక్కలు నాటడం మంచిది. : ఎండ వేడికి ప్రజలు అబ్బా అంటున్నారు. ఉదయం 8 గంటల నుంచే భానుడి భగభగలు. బయటకు వెళితే చమటలు పట్టిస్తున్న వేడి సెగలు .ఇంట్లో ఉంటే ఉక్కపోత సెగలు. ఇదీ వేసవి పరిస్థితి. మధ్యాహ్నం తర్వాత పరిస్థితి మరింత దారుణం. బయటకు వెళితే క్షేమంగా తిరిగి వస్తామా అన్నట్లు ఉంది పరిస్థితి. కొందరు వేడి కారణంగా అనారోగ్యానికి గురవుతుండగా మరికొందరు వడదెబ్బతో ప్రాణాలు కోల్పోతున్నారు. దేశవ్యాప్తంగా ఇప్పటికే డజన్ల కొద్దీ వడదెబ్బ మరణాలు సంభవించాయన్న వాస్తవం. ఈ సంక్షోభ తీవ్రతను స్పష్టం చేస్తోంది. ఏప్రిల్ నెలలోనే ఉష్ణోగ్రతలు 46 డిగ్రీల సెల్సియస్‌ను దాటిన నేపథ్యంలో మే నెలలో వడదెబ్బ ప్రభావం ఎంత తీవ్రంగా ఉంటుందోనన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు బయటకు రాకపోవడం ఉత్తమం. తగినంత నీరు తాగడం, ఓఆర్ఎస్ వాడటం ద్వారా డీహైడ్రేషన్ నుంచి తప్పించుకోవచ్చు. కార్బన్ ఉద్గారాలను తగ్గించడం, అడవుల సంరక్షణ ద్వారా దీర్ఘకాలికంగా ఇటువంటి వాతావరణ మార్పులను అడ్డుకోవచ్చు. వేసవి వచ్చిన ప్రతిసారి కలవరపెట్టే అంశం వడదెబ్బ. వడదెబ్బ బారిన పడి ప్రతిసారి అనేక మంది ప్రాణాలు కోల్పోతూ ఉండగా తెలుగు రాష్ట్రాలు సహా దేశవ్యాప్తంగా ఈసారి కూడా మరణాలు నమోదయ్యాయి. తెలంగాణలో ఏప్రిల్ 25న ఒక్క రోజే ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఈ వేసవిలో దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు సంభవించిన వడదెబ్బ మరణాల గురించి కచ్చితమైన సమాచారం లేకున్నా వివిధ రాష్ట్రాల్లో రోజూ పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నట్లు తెలిసింది. ఇందులో ఎక్కువగా పొలం పనులు చేసేవారు, పని మీద బయటకు వెళ్లిన వారే ఉంటున్నారు. ఏప్రిల్‌లో దేశంలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 46 డిగ్రీల వరకు నమోదయ్యాయి. మే మాసంలో ఎండలు మరింత విరుచుకపడే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో మరో నెల రోజుల్లో వడదెబ్బ మరణాలు పెరగవచ్చనే ఆందోళన వ్యక్తం అవుతోంది.

# విశ్వ కళ్యాణ కారకం రామాయణ పఠనం





వెల్దుర్తి, మే 5 (శ్రీచక్ర): ఆదికవి వాల్మీకి ప్రపంచానికి అందించిన పరమ కళ్యాణ కారకమైన గ్రంథం శ్రీమద్రామాయణమని, రామాయణంలోని ప్రతి అంశము ఈనాటికీ మానవులందరికీ మార్గదర్శనీయాలుగా ఉన్నాయని, శ్రీరామచంద్రుని సుగుణాలు, ధర్మ నిర్వహణ ఆచంద్ర తారార్కము అనుసరణీయాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్, ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యక్రమనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి అన్నారు. హిందూ ధర్మ ప్రచార పరిషత్ ధార్మిక కార్యక్రమాలు వెల్దుర్తి మండలం మల్లేపల్లి గ్రామంలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో మంగళవారం ధార్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మొదటిరోజు శ్రీమద్రామాయణ ప్రాముఖ్యంపై ధార్మిక ఉపన్యాసకులు సాహితీవేత్త కవి రాజహంస డాక్టర్ తొగట సురేశ్ బాబు ప్రవచించారు. ఉపన్యాసకులు మాట్లాడుతూ రామాయణము అన్నదమ్ముల అనుబంధానికి, భార్యాభర్తల అనురాగానికి, పాలకుల ధర్మ నిర్వహణకు, మానవుని పురుషార్థ సాధనకు అవసరమైన అన్ని అంశాలను తెలియజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తిరునగరి రంగస్వామి, గ్రామ పెద్దలు కారం రామిరెడ్డి, భజన మండలి అధ్యక్షులు కె. రుక్మాంగధ రెడ్డి, హార్మోనిస్టు గొల్ల చిన్నయ్య, భజన మండలి సభ్యులు తబలిస్ట్ టి. రామాంజనేయులు, వి. శేఖర్, భాష్యం శీలయ్య, చిన్న మాధన్న, సూర మాదన్న, ఎల్లయ్య, వి. రామకృష్ణ, సుంకన్న, చిన్న గోవింద రెడ్డి, బి. మద్దిలేటి, యం. చిన్న రాముడు, పి. సిద్దయ్యతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రైతులకు ప్రభుత్వం గిట్టుబాటు ధరలు కల్పించాలి

**నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి**



నంద్యాల, మే 5 (శ్రీచక్ర): పాణ్యం మండలం గోనవరం, ఆలమూరు గ్రామంలో వరి రైతులను పరామర్శించి రైతులకు ప్రభుత్వం గిట్టుబాటు ధరలు కల్పించాలని సోమవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. నంద్యాల జిల్లా పాణ్యం మండలంలో రైతులతో మాట్లాడిన కాటసాని రాంభూపాల్ రెడ్డి వరి ధర కేవలం రూ 1100 మాత్రమే ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేసిన కాటసాని రామభూపాల్ రెడ్డి. పంటలకు సరైన ధర లేక రైతులు నష్టాల్లో కూరుకుపోతున్నారని విమర్శ. ప్రభుత్వం వాస్తవాలను దాచిపెట్టి అసత్య ప్రచారం చేస్తోందని మండిపడ్డ జిల్లా అధ్యక్షుడు కాటసాని రామభూపాల్. క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి డిమాండ్. వైసీపీ ప్రభుత్వంలో రైతులకు రక్షణ ఉండేదని వ్యాఖ్యానించిన కాటసాని. వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో రైతులకు మద్దతు ధర కల్పించి,ప్రభుత్వమే పంటను కొనేదని పేర్కొన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ఎన్నికల హామీలు అమలు కాలేదని ఆరోపించిన కాటసాని రామభూపాల్ రెడ్డి. క్షేత్రస్థాయిలోకి వస్తే మీకు రైతుల సమస్యలు తెలుస్తాయని నారా చంద్రబాబు నాయుడు,నారా లోకేష్ పై తీవ్ర విమర్శలు చేసిన జిల్లా అధ్యక్షుడు రామభూపాల్ రెడ్డి. పచ్చ మీడియా ద్వారా తప్పుదారి పట్టించే ప్రచారం జరుగుతోందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో మద్యం అమ్మకాలు పెరిగాయని ప్రతి గ్రామంలో బెల్టు షాపులు నాలుగైదు ఉన్నాయని విమర్శించారు. ఈ కూటమి ప్రభుత్వంలో ఎరువులు,మందుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వరి,మొక్కజొన్న,జొన్నలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టపోతున్నారని మండిపడ్డారు. రైతుల సమస్యలు ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నించారు. పంటల కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రైతులను ఆదుకునే చర్యలు వెంటనే తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాణ్యం మండల నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత ... మనందరి బాధ్యత

**ఆలూరులో మహిళల భద్రత పై అవగాహన సదస్సు.**
**మీ రక్షణ- మా బాధ్యత " అవగాహన కార్యక్రమం**
**మహిళల రక్షణ కవచం ... శక్తియాప్ వినియోగించుకోవాలి**
**చట్టాల పై అవగాహన పెరిగితేనే నేరాలు తగ్గుతాయి**
**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్**






మహిళల పై నేరాల నివారణ కు అవగాహన కల్పించేందుకు " మీ రక్షణ – మా భాద్యత " పేరుతో ఆలూరు మండల కేంద్రంలోని ఇబ్రహీం ఫంక్షన్ హాల్ లో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.ఈ సంధర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారన్నారు. సమస్యల విషయం లో సంకోచం లేకుండా పోలీసులను సంప్రదించాలని మహిళలకు పిలుపునిచ్చారు. చట్టాల పై అవగాహన పెరిగితే నేరాలు తగ్గుతాయన్నారు. మహిళల భద్రతకు చట్టాలు ఉన్నాయన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి చట్టాలు ఉన్నాయన్నారు. మహిళలకు ఓటు హక్కు, ఆస్తిలో సమాన భాగ హక్కులు ఇచ్చారన్నారు. పోక్సో చట్టం , బాల్య వివాహాల చట్టం, నిర్భయ చట్టాలు ఉన్నాయన్నారు. పని ప్రదేశంలో, సమాజంలో ఎమైనా మహిళల పై అఘాయిత్యాలు జరిగినప్పుడు పోలీసు స్టేషన్ కి వచ్చి ఫిర్యాదులు చేయాలన్నారు. ఎలాంటి భయాలు లేకుండా పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదులు చేస్తనే చట్టాలు ఉపయోగపడతాయన్నారు. మహిళల భద్రత మనందరి భాద్యత అన్నారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేందుకు జిల్లా పోలీసు శాఖ గట్టి చర్యలు చేపట్టిందన్నారు. పోలీసుస్టేషన్ కు రాకుండా మహిళల రక్షణ కవచం వంటి శక్తి యాప్ ఆధునిక సాంకేతిక సదుపాయాలను మహిళలు వినియోగించుకోవాలన్నారు. ఎమర్జెన్సీ పరిస్థితుల్లో ఈ యాప్ ద్వారా వెంటనే సహాయం పొందవచ్చని, మహిళల భద్రత కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు.మహిళలు ఎటువంటి వేధింపులు ఎదుర్కొన్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, అత్యవసర సహాయం కోసం డయల్ 112, 181, 1098, 1930 హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించాలన్నారు. మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. పత్తికొండ డిఎస్పీ వెంకట్రామయ్య మాట్లాడుతూ మహిళలు తమ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఆపద సమయంలో భయం వీడి పోలీసులను సంప్రదించాలని కోరారు. వేధింపులు జరిగినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సామాజికంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ శాఖలన్నీ సమన్వయంతో పనిచేస్తున్నాయన్నారు. సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్ మరియు ఇతర భద్రతా చర్యలపై మహిళలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు చట్టాల పై అవగాహన కల్పించాలనే ఆలోచనతోనే ఈ కార్యక్రమం చేపట్టారన్నారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగినా, మహిళలకు సమస్యలున్నా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మహిళలు అత్యవసర సమయంలో శక్తి యాప్ వినియోగించాలన్నారు. సైబర్ నేరాల పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇంచార్జ్ ఆలూరు వైకుంఠం జ్యోతి , ఆలూరు గవర్నమెంట్ డాక్టర్ మమత ప్రియ, ఆలూరు సిఐ రవిశంకర్ రెడ్డి, ఆస్పరి సిఐ శ్రీనివాస నాయక్ దేవనకొండ సిఐ వేణుగోపాల్, ఆలూరు ఎస్సై మన్మథ విజయ్ , ఆస్పరి, హోళగుంద, హాలహర్వి ఎస్సై లు , 800 మంది ఆలూరు నియోజకవర్గ ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్స్, అంగన్వాడి హెల్పర్స్, గ్రామ, వార్డు సచివాలయ మహిళా పోలీసులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీకి వేగం

**మే నెల లక్ష్యాల మేరకు పంపిణీ పూర్తి చేయాలి: సీసీఎల్ఏ**



నంద్యాల, మే 05 (శ్రీచక్ర): జిల్లాలో ఈ నెలకు నిర్దేశించిన లక్ష్యాల మేరకు పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. రాష్ట్ర భూపరిపాలన ప్రధాన కమిషనర్ జి. జయలక్ష్మితో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె ఈ విషయాన్ని వివరించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నుంచి రీ–సర్వే, పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ, 22ఏ భూ సమస్యల పరిష్కారం, పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారం, రెవెన్యూ క్లినిక్‌ల నిర్వహణ తదితర అంశాలపై సీసీఎల్ఏ జి. జయలక్ష్మి రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లతో జూమ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్‌తో పాటు ల్యాండ్ అండ్ సర్వే విభాగానికి చెందిన అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ జయలక్ష్మి మాట్లాడుతూ, మే నెలకు కేటాయించిన లక్ష్యాల మేరకు పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీని పూర్తి చేయాలని ఆదేశించారు. జూన్ నెలలో పంపిణీ చేయాల్సిన పాస్ పుస్తకాల కోసం రైతుల వివరాలు, భూమి విస్తీర్ణం తదితర సమాచారాన్ని ముందుగానే సిద్ధం చేసుకుని, ప్రచురణకు ముందు అన్ని వివరాలను సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. అలాగే, 22ఏ భూ సమస్యల పరిష్కారంలో భాగంగా నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూములకు సంబంధించిన మార్గదర్శకాలు, ప్రభుత్వ ఉత్తర్వులను క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు చేపట్టాలని తెలిపారు. పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా అందిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలన్నారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, జిల్లాలో పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీకి సంబంధించి ఈ–కేవైసీ ప్రక్రియను పూర్తి చేసి, రైతులకు అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 22ఏ భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్‌లలో వచ్చిన దరఖాస్తులను రెవెన్యూ అధికారులు స్వయంగా పరిశీలించి, దరఖాస్తుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలను అర్థం చేసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారని వెల్లడించారు.


# విభిన్న ప్రతిభావంతులకు త్రీ వీలర్ స్కూటర్లు పంపిణీ



మంత్రాలయం , మే 5,(శ్రీచక్ర) : మంత్రాలయం మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని తెదేపా కార్యాలయంలో మంత్రాలయం టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి సూగురు , చిలకలడోణ గ్రామాలకు చెందిన విభిన్న ప్రతిభవంతులకు త్రీ వీలర్ స్కూటర్లు ను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తోందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని ప్రశంసించారు. మంత్రాలయం నియోజకవర్గంలో మొత్తం 10 మందికి దివ్యాంగులకు సదుపాయం లభించిందన్నారు. అనంతరం లబ్ధిదారులు తమకు అందిన సహాయంపై ఆనందం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,మంత్రాలయం ఇన్చార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండుటెండలోనూ లైన్మెన్ విద్యుత్ సేవలు...!

కోట : మే 5 (శ్రీ చక్ర):కోట మండలంలోని శ్యాంసుందర పురంలో విద్యుత్ ట్రాన్స్ఫారం లో కొద్దిపాటి సాంకేతిక లోపంతో విద్యుత్ సరఫరా కు అంతరాయం కలిగింది.దీంతో స్థానిక కాలనీవాసులు కోట విద్యుత్ లైన్మెన్ కరిముల్లా కు టిడిపి నాయకురాలు సుహాసిని సమాచారం ఇవ్వడంతో తక్షణమే స్పందించిన విద్యుత్ లైన్మెన్ కరిముల్లా మండుటెండల్లోనూ విద్యుత్ ట్రాన్స్ఫారంను ఎక్కి సాంకేతిక లోపంను సరిచేసి విద్యుత్ సరఫరాను అందించడం జరిగింది.ప్రస్తుతం వేసవిలో అధికంగా సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి.విద్యుత్ వినియోగదారులు మధ్యాహ్నం వేళలో ఏసీ,ఇతర భారీ విద్యుత్ పరికరాలను బాధ్యతాయుతంగా వాడాలని,తద్వారా విద్యుత్ అంతరాయాలను నివారించవచ్చని విద్యుత్ శాఖ అధికారులు చెప్తున్నారు.



శ్రీచక్ర

బుధవారం 06-05-2026

## కేరళలో యూడీఎఫ్ ఘన విజయం: కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



మార్కాపురం మే 5 ( శ్రీచక్ర)మార్కాపురం, కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో పది సంవత్సరాల తర్వాత యుడిఎఫ్ కూటమి 2/3 వంతు మెజార్టీతో ఘన విజయం సాధించడం పట్ల మార్కాపురం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మంగళవారం గడియార స్తంభం ఆవరణలో పెద్ద ఎత్తున సంబరాలు.జరుపుకున్నారు.ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో.కాంగ్రెస్. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు టపాసులు కాల్చి, స్వీట్లు పంచి ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి గ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో కానీ, దేశంలో కానీ సోదరభావం పెంపొందుతుంది. అభివృద్ధి జరుగుతుంది, నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయనిపేద ప్రజలకు . ఎంతో మేలు జరుగుతుందని . రాజ్యాంగబద్ధ పాలన అందుతుంది. అన్ని మతాల వారికి, అన్ని భాషల వారికి, అన్ని జాతుల వారికి, అన్ని ప్రాంతాల వారికి సమాన హక్కులు లభిస్తాయి. అందరినీ కలుపుకొని వెళ్లే పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే" అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు:మార్కాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్, ఉమ్మడి ప్రకాశం జిల్లా మైనార్టీ జనరల్ సెక్రెటరీ షేక్ అబ్దుల్లా, మార్కాపురం నియోజకవర్గ మైనార్టీ సెల్ చైర్మన్, మార్కాపురం నియోజకవర్గ కేకేసీ అధ్యక్షుడు షేక్ ఇమ్రాన్,పట్టణ కేకేసీ అధ్యక్షులు షేక్ నాగూర్ భాష, కాంగ్రెస్ నాయకులు సామెల్, షేక్ మహబూబ్ సుభాని మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## జీపు.మోటార్.వర్కర్స్.యూనియన్ నూతన కమిటీని.ఏకగ్రీవంగా. ఎన్నిక



మార్కాపురం మే 5 ( శ్రీ చక్ర)మార్కాపురం :జీపు మోటార్ వర్కర్స్ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. జీపు.మోటార్.వర్కర్స్. యూనియన్(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పూల సుబ్బయ్య శాంతిభవన్‌లో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా యూనియన్ గౌరవ అధ్యక్షులు అందే నాసరయ్య, ఏఐటీయూసీ నాయకులు ఎస్.కె. కాసిం హాజరయ్యారు. ఈ సందర్భంగా అందే నాసరయ్య మాట్లాడుతూ కార్మికుల భద్రత, సంక్షేమం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.ప్రమాద.మరణంసంభ.వించినపుడు కుటుంబానికి రూ. 10 లక్షలు, సహజ మరణానికి రూ.5 లక్షలు పరిహారం అందించాలని కోరారు. అలాగే పిఎఫ్, ఈఎస్ఐ పథకాలను కచ్చితంగా అమలు చేయడంతో పాటు కార్మికులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని సూచించారు. 60 సంవత్సరాలు దాటిన కార్మికులకు వృద్ధాప్య పెన్షన్ అందించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా జీపు మోటార్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీని.ఏకగ్రీవంగా.ఎన్నుకున్నారు. డ్రైవర్లంతా కలిసి కమిటీ సభ్యులను ఎంపిక చేశారు.నూతన కమిటీ: అధ్యక్షుడు ఏర్వ దేవి రెడ్డిఉపాధ్యక్షుడు పిక్కిలి శ్రీనివాసులు.సెక్రటరీ మురికిపూడి దాసుజాయింట్ సెక్రటరీ ? మండ్ల శ్రీనివాసులుఖజాంచి కిలారి ప్రసాద్ రావుజాయింట్ ఖజాంచి పూసలపాటి కాశయ్య.ప్రధాన కార్యదర్శి భీమవరం విష్ణుమూర్తి ఎన్నుకోవడం జరిగింది

### కేశవరంలో వన్ మంత్...వన్ విలేజ్..ఫోర్ విజిట్..., గ్రామస్తులతో మాట్లాడుతున్న తహసీల్దార్ కటారి.జయ జయ రావు.,

కోట :మే 5 (శ్రీ చక్ర):మండలంలో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా "వన్ మంత్.. వన్ విలేజ్.. ఫోర్ విజిట్స" కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయడం జరిగిందని కోట తహసీల్దార్ కటారి.జయ జయ రావు అన్నారు.ఈ సందర్భంగా మంగళవారం కోట మండలం కేశవరం గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో తాహాసిల్దార్ కటారి.జయ జయ రావు మాట్లాడుతూ గ్రామస్థాయిలోనే భూవివాదాలను గుర్తించి,దశలవారీగా పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.ఈ విధానంలో భాగంగా ఒక గ్రామాన్ని ఎంపికచేసి ఒక నెలలో నాలుగు విడతలుగా అధికారులు గ్రామానికివెళ్లి ప్రజల భూసమస్యలను పరిశీలించి పరిష్కారం చూపడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు.భూ రికార్డులు,మ్యూటేషన్లు, సాదాబైనామా,డీకేటీ పట్టాలు, హౌస్ సైట్స్‌వంటి అంశాలపై వస్తున్న ఫిర్యాదులను సమగ్రంగా పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతోందన్నారు.ఇప్పటి వరకు భూ సమస్యల పరిష్కారంలో ప్రజలు పలుమార్లు కార్యాలయాలు చుట్టూ తిరగాల్సి రావడం,సమస్యలు కోర్టులకు వెళ్లడంవంటి ఇబ్బందులను ఈ విధానం తగ్గిస్తుందని వివరించారు.గ్రామస్థాయిలోనే సమస్యలను గుర్తించి పరిష్కరించడం ద్వారా ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతుందని తహసీల్దార్ తెలిపారు.ఇప్పటివరకు డిసెంబర్, జనవరి,ఫిబ్రవరి నెలల్లో మండలాల్లో పలు గ్రామాల్లో కార్యక్రమాన్ని నిర్వహించగా, అందులో పలు గ్రామాల్లో భూసమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యాయని,మిగిలిన గ్రామాల్లోనూ సమస్యల పరిష్కారం దిశగా చర్యలు కొనసాగుతున్నాయన్నారు.ఈ కార్యక్రమం ద్వారా భూవివాదాలు తగ్గడంతోపాటు ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతోందని తహసీల్దార్ వివరించారు.ఈ కార్యక్రమంలో తాహాసిల్దార్ కటారి.జయ జయ రావు,ప్రత్యేక అధికారులు శివకుమార్, వీఆర్వో పోలయ్య, సర్వేయర్,చిట్టేడు సొసైటీ చైర్మన్ చాపల.శ్రీనివాసులు,టీడీ నాయకులు కోటి,వెంకటేశ్వర్లు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.



## లస్కర్ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి: మంత్రి సుభాష్. 33 మంది లస్కర్లకు రూ.10 లక్షల భీమా పత్రాలు.





రామచంద్రపురం,మే5( శ్రీచక్ర)గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ తన సొంత నిధులతో రామచంద్రపురం నియోజకవర్గానికి చెందిన 33 మంది అవుట్‌సోర్సింగ్ లస్కర్లకు రూ.10 లక్షల ప్రమాద భీమా పత్రాలను అందజేశారు. ఈ పత్రాలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, జనసేన పార్టీ రామచంద్రపురం నియోజకవర్గ ఇంచార్జీ పోలిశెట్టి చంద్రశేఖర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ రైతులు, ప్రజల శ్రేయస్సు కోసం రేయింబవళు కష్టపడే లస్కర్ల సంక్షేమం కోసం మురాలశెట్టి సునీల్ కుమార్ స్వచ్ఛందంగా తన సొంత నిధులను వెచ్చించి ప్రమాద భీమా కల్పించడం అభినందనీయమని ప్రశంసించారు. కూటమి ప్రభుత్వం లస్కర్ల సంక్షేమాన్ని ముఖ్య లక్ష్యంగా తీసుకుని, వారి జీతాలను ఒకేసారి రూ.6,500 పెంచిందని తెలిపారు. లస్కర్లందరూ ఈ-శ్రం పోర్టల్‌లో నమోదు చేసుకుని, ప్రభుత్వం అందించే ప్రమాద భీమా వంటి పథకాల లబ్ధి పొందాలని సూచించారు.గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ మాట్లాడుతూ రైతులకు నీరు అందించే కీలక బాధ్యతలు నిర్వహించే లస్కర్లకు భద్రత అత్యంత అవసరమని పేర్కొన్నారు. వారి కుటుంబాలకు ఆర్థిక రక్షణ కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ ప్రమాద భీమా పథకాన్ని సొంతంగా అమలు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా లస్కర్ల సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ తమలంపూడి సుధాకర్ రెడ్డి, గోదావరి తూర్పు డెల్టా డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ, ఉండవల్లి శివ, చవ్వాకుల నారాయణమూర్తి, కాజులూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొండా వెంకన్న, కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు, డీసిలు లఖాని కృష్ణ చైతన్య, పేపకాయల నారాయణరావు , విజయగోపాలరాజు , సుబ్రహ్మణ్యేశ్వర చౌదరి, సానా శ్రీనివాస ప్రసాద్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యను ప్రోత్సహిద్దాం. పదిలో ప్రతిభావంతులకు సత్కారం.





రామచంద్రపురం,మే5( శ్రీచక్ర)రామచంద్రపురం నియోజకవర్గంలో ప్రభుత్వ విద్యను ప్రోత్సహిస్తూ, పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థులను అభినందిస్తూ ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమం నిర్వహించారు. కాజులూరు, కే.గంగవరం, రామచంద్రపురం మండలాల్లో ప్రభుత్వ హైస్కూల్లో ఉత్తమమైన మార్కులతో ఉత్తీర్ణులైన ప్రతిభావంతులైన విద్యార్థులను, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను, మండల విద్యాశాఖ అధికారులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు జ్ఞాపికలు అందజేసి, వారితో మమేకమై విందు భోజనం ఏర్పాటు చేయడం ద్వారా విద్యపై మరింత ఆసక్తి పెంచేలా ప్రోత్సహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి మంచి ఫలితాలు సాధించడం గర్వకారణమని, ఇది ఇతర విద్యార్థులకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సుభాష్ తండ్రి సత్యం మాట్లాడుతూప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రభుత్వం తీసుకుంటున్న సంస్కరణలు ఎంతో ఫలప్రదంగా మారుతున్నాయని పేర్కొన్నారు.విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా వారు మరింత ఉన్నత లక్ష్యాలను సాధించగలుగుతారని అన్నారు ద్రాక్షారామం మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో అక్కల రిశ్వంత్ రాయ్ చేపట్టిన ఈ కార్యక్రమం ఇతరులకు మార్గదర్శకంగా నిలుస్తుంది అని అన్నారు.ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ ఉంది. వారికి సరైన ప్రోత్సాహం అందిస్తే దేశానికి మేలు చేసే శక్తిగా ఎదుగుతారు. విద్యార్థుల కృషిని గౌరవిస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తాము అని తెలిపారు. కూటమి ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో విద్యావ్యవస్థలో తీసుకొస్తున్న మార్పులు, సంస్కరణలు పదవ తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు దోహదపడ్డాయని ఈ సందర్భంగా పలువురు ఎంఈఓ లు, హెచ్ఎంలు అభిప్రాయపడ్డారు.మండల విద్యాశాఖ అధికారులు వాసంశెట్టి నాగేశ్వరి, ఏ. నాగరాజు, పి. జాన్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ కార్యక్రమంపై ఆనందం వ్యక్తం చేస్తూ, విద్యార్థుల్లో మరింత ఉత్సాహం నింపే కార్యక్రమమని అభినందించారు.కార్యక్రమం ఆద్యంతం ఆహ్లాదకర వాతావరణంలో సాగి, విద్యార్థులకు ప్రేరణనిచ్చే విధంగా విజయవంతమైంది.అత్యధిక మార్కులు సాధించిన ప్రతిభావంతులు వీరే. రామచంద్రపురం మండలంలో ఎం పూజ శ్రీ వెంకట కళ్యాణి -590 మార్కులు, వై వెంకట సాయి 583, సిహెచ్ కీర్తన రిషిత 582, కే హర్షిని దుర్గ 580, పి ప్రియాంక 581. మార్కులు సాధించారు.ద్రాక్షారామంలో కే అభి శ్రీ 593 మార్కులు, ఏ గీతా సత్యమని 584, ఏం లిఖిత శరహా 580 మార్కుల సాధించారు.కాజులూరు మండలంలో జి తేజ శ్రీ రమ్య 586 మార్కులు, బి సత్య స్నేహ గౌతమి 580 మార్కులు సాధించారు.గంగవరం మండలంలో శీలం సునీత 588, పితాని శివ వర్షిని 581, కోలా పుష్పలత 581, కుందూరు హైస్కూల్లో వేముల శివరామకృష్ణ 581 మార్కులతో ప్రభుత్వ పాఠశాలల నుంచి అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణవడం గమనార్హం

# జగనన్న టెక్‌ఫోర్స్ ప్రోగ్రాం

విజయవాడ, మే 5 సామాజిక మాధ్యమాల్లో వైసీపీ యాక్టివిటీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అధికారంలో ఉన్నప్పుడు, ప్రతిపక్షంలోకి వచ్చాక కూడా సోషల్ మీడియాను గట్టిగానే వాడుతూ ఉంటుంది పార్టీ. అయితే ప్రజల మీద దాని ప్రభావం దృష్ట్యా ఇక నుంచి నెక్స్ట్ లెవల్‌కు తీసుకువెళ్లేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోందట అధిష్టానం. జగన్ చేస్తున్న రైతు పరామర్శ యాత్రలు, పీపీపీపై పోరుబాట, పార్టీ పరంగా నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాలు సోషల్ మీడియా ట్రెండింగ్‌లో ఉంటున్నావాటికి ఇంకా మైలేజ్ రావాల్సి ఉందని, ఆశించిన మేర రాలేదన్న అభిప్రాయం వైసీపీ పెద్దల్లో ఉందట.ఇతర అంశాలు తమ పార్టీ ట్రెండ్స్‌ను బైపాస్ చేస్తున్నాయన్న అభిప్రాయానికి వచ్చినట్టు తెలిసింది. రాజకీయ ప్రత్యర్థులు కావాలనే వేరే అంశాలను స్ట్రీమ్‌లైన్‌లోకి తీసుకువచ్చి తమకు రావాల్సిన మైలేజ్‌ను తగ్గిస్తున్నారన్న క్లారిటీకి వచ్చింది ఫ్యాన్ అధినాయకత్వం. అందుకే ఇక కేవలం సభలు, సమావేశాలతోనే సరిపెట్టకుండా టెక్నాలజీ సపోర్ట్‌తో సరికొత్త గేమ్ ప్లాన్ సిద్ధం చేస్తోంది. దానిపేరే జగనన్న టెక్‌ఫోర్స్ ప్రోగ్రాం. సాధారణ పార్టీ కార్యకర్తలు, పార్టీకి కోర్ సింపతైజర్స్‌గా ఉంటే ఐటీ ప్రొఫెషనల్స్‌ను ఒకే తాటిపైకి తీసుకురావడమే ఈ ప్రోగ్రామ్ ముఖ్య ఉద్దేశం. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, డిజిటల్ నిపుణులను ఈ కార్యక్రమంలోకి ఆహ్వానించి వారి నైపుణ్యాన్ని పార్టీ కోసం వాడుకునేలా పక్కా రోడ్ మ్యాప్ సిద్ధం చేస్తున్నట్టు తెలిసింది.దానిద్వారా సోషల్ మీడియాలో పార్టీ ప్రజెన్స్‌ను పెంచడమే కాకుండా ప్రత్యర్థుల ఆరోపణలను తిప్పికొట్టడం, అదే టైంలో? వైసీపీ ప్రభుత్వ హయాంలో చేసిన మంచి పనుల్ని కూడా జనంలోకి తీసుకువెళ్ళాలన్న బహుళ లక్ష్యాలను నిర్దేశించుకున్నట్టు తెలుస్తోంది. ఒక్క ముక్కలో చెప్పాలంటే వైసీపీని డిజిటల్‌గా మరింత బలోపేతం చేయాటమే జగనన్న టెక్‌ఫోర్స్ లక్ష్యం. దానికి సంబంధించి ఎలాంటి ముందస్తు హడావిడి చేయకూడదని నిర్ణయించుకున్నారట. స్టార్ట్ అయినప్పటికంటే?.రిజల్ట్ వచ్చినప్పుడు ప్రోగ్రాం పేరు బయటకు రావాలనే కాన్సెప్ట్‌తో సైలెంట్ మోడ్‌లో ఆపరేషన్ మొదలుపెట్టినట్టు పార్టీ వర్గాలు చెప్పుకుంటున్నాయి. ఫీల్డ్ లెవల్‌లో ప్రతి మండలానికి ఒక టెక్ వాలంటీర్‌ను నియమించి.. గ్రౌండ్ నుంచి కేడర్‌కు డిజిటల్ సపోర్ట్ అందించేలా ప్లాన్ సిద్ధం చేశారు. ఆన్ లైన్ రిప్యుటేషన్ మేనేజ్మెంట్?ద్వారా సోషల్ మీడియాలో పార్టీ ఇమేజ్‌ను ఎప్పటికప్పుడు మానిటర్ చేయడం, సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్ చేసి వైసీపీకి సంబంధించిన పాజిటివ్ నేరేటివ్ మొదలయ్యాయి. ఇప్పటికే వెబ్‌సైట్లు, క్యూఆర్ కోడ్‌ల ద్వారా భారీ సంఖ్యలో టెక్ వారియర్లను ఆన్‌బోర్డ్ చేస్తోంది.. ఫోర్స్ పని చేస్తుంటే.. మరోవైపు ఈ టెక్నో వారియర్స్ ఆన్‌లైన్‌లో పార్టీకి మద్దతుగా పోరాడతారు. డిజిటల్ యుగంలో మారుతున్న రాజకీయ సమీకరణలకు అనుగుణంగా వైసీపీ తీసుకున్న ఈ నిర్ణయం రాబోయే రోజుల్లో గేమ్ ఛేంజర్ అవుతుందా? సోషల్ మీడియాలో పట్టు పెరుగుతుందా అన్న చర్చలు నడుస్తున్నాయి

## ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్ ఆధ్వర్యంలో తిన్నెలపూడి పంచాయతీలో అభివృద్ధి పనులపై దృష్టి పెడతా...!

### త్రాగునీటి సమస్యపై తక్షణమే స్పందించిన గండవరం.సుష్మా రెడ్డి..,



కోట:మే 5 (శ్రీ చక్ర):కోట మండలంలోని తిన్నెలపూడి పంచాయతీ పరిధిలో ప్రజలకు అందించే త్రాగునీటి విద్యుత్ మోటర్ గత కొన్ని రోజులుగా మరమ్మతులకు గురికావడంతో ప్రజలు తాగునీటి కొరకు అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది.దీంతోతక్షణమేటిడిపినాయకురాలు గండవరం. సుష్మా రెడ్డి స్పందించి సొంత నిధులతో యుద్ధ ప్రాతిపదికన త్రాగునీటి మోటర్ కు మరమ్మతులు చేసి తిన్నెలపూడి ప్రజలకు త్రాగునీటిని అందించడం జరిగింది.త్రాగునీటి సమస్య పరిష్కారం అవ్వడంతో తిన్నెలపూడి ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.అనంతరం గండవరం.సుష్మా రెడ్డి మాట్లాడుతూ గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు తిన్నెలపూడి పంచాయతీలో అభివృద్ధి పనులపై దృష్టి సారిస్తానని తెలియజేస్తూ వేసవికాలంలో త్రాగునీటి సమస్య లేకుండా ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధి పనులపై స్పందించే విధంగా చూస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ రియాజుద్దీన్,తిన్నెలపూడి గ్రామస్తులు ఉన్నారు.

## పాలిసెట్ లో స్టేట్ ర్యాంకులు సాధించిన మోడరన్ విద్యార్థులు



రామచంద్రపురం,మే 5( శ్రీచక్ర)మంగళవారం ప్రకటించిన పాలిసెట్ ఫలితాలలో మోడరన్ కోచింగ్ సెల్ విద్యార్థులు అత్యుత్తమ స్టేట్ ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి. రావు మాట్లాడుతూ ఎన్. ప్రశంస స్టేట్ 433 ర్యాంక్, డి చిన్నారి స్టేట్ 997వ ర్యాంకు, ఆర్. తేజ ఐశ్వర్య స్టేట్ 1371 ర్యాంకు, ఆర్.దివ్యశ్రీ స్టేట్ 2623వ ర్యాంకు సాధించినట్లు పేర్కొన్నారు. వీరిలో ప్రశంస,దివ్యశ్రీ తమ మోడరన్ హైస్కూల్ విద్యార్థులు కాగా, చిన్నారి,తేజ ఐశ్వర్య సంపర జిల్లా పరిషత్ హైస్కూల్ కి చెందిన విద్యార్థులని రావు పేర్కొన్నారు. అదేవిధంగా తమ వద్ద కోచింగ్ పొందిన విద్యార్థుల్లో ఐదువేల లోపు ర్యాంకులు 16 మంది, పదివేల లోపు ర్యాంకులు లోపు 45 మంది సాధించినట్లు రావు పేర్కొన్నారు. ప్రతి విద్యా సంవత్సరం పాలీసెట్ లో తమ విద్యార్థులు అత్యుత్తమ స్టేట్ ర్యాంకులు సాధించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను రావు అభినందించారు.

## అనారోగ్య బాధితులకు ఆర్థిక భరోసాగా సీఎం సహాయ నిధి.మంత్రి వాసంశెట్టి సుభాష్.



రామచంద్రపురం,మే5( శ్రీచక్ర)రామచంద్రపురం నియోజకవర్గంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 19 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 19.9 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, శెట్టి బలిజ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కుడిపూడి సత్తిబాబు, మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. పేద ప్రజల సంక్షేమం, ముఖ్యంగా ఆరోగ్య పరిరక్షణ విషయంలో ముఖ్యమంత్రి సహాయనిధి కష్టకాలంలో ఆదుకునే ఆపన్నహస్తమని పేర్కొన్నారు.అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఈ సహాయం గొప్ప భరోసానిచ్చే చర్యగా మంత్రి సుభాష్ అభివర్ణించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం సహాయనిధి అందేలా కృషి కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# స్టీల్ ప్లాంట్ కు బూస్టర్ డోస్

విశాఖపట్టణం, మే 5 వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను పూర్వ వైభవానికి తీసుకురావాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం రెండో విడత ఆర్థిక చేయూతను ప్రకటించింది. ఇప్పటికే గతేడాది రూ.11,440 కోట్లు కేటాయించి ప్లాంట్‌ను గాడిలో పెట్టిన కేంద్రం, ఇప్పుడు కార్యకలాపాలను దీర్ఘకాలం పాటు సుస్థిరంగా కొనసాగించేందుకు అదనంగా మరో రూ.8,097 కోట్లు మంజూరు చేయనుంది. కేంద్ర ఉక్కుశాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి ఈ ప్యాకేజీకి సంబంధించిన ఫైల్‌ను క్లియర్ చేసి, ఆర్థికశాఖ ఆమోదం కోసం పంపారు.ఆర్థికశాఖలోని వ్యయ విభాగం పచ్చజెండా ఊపిన వెంటనే ఈ అంశం కేంద్ర మంత్రివర్గం ముందుకు వెళ్లనుంది. క్యాబినెట్ ఆమోదం పొందిన వెంటనే ఈ నిధులు స్టీల్‌ప్లాంట్‌కు అందుతాయి. తొలిదశ ప్యాకేజీ తరహాలోనే, ఈ రూ.8,097 కోట్లను కూడా ఈక్విటీ రూపంలో సమకూర్చాలని కేంద్ర ఉక్కుశాఖ నిర్ణయించింది. గతంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కేంద్రాన్ని సంప్రదించడంతో రూ.11,440 కోట్ల ప్యాకేజీ అందింది. అందులో రూ.10,300 కోట్లు ఈక్విటీగా, మిగిలిన రూ.1,140 కోట్లు వర్కింగ్ క్యాపిటల్ రుణాల రూపంలో అందాయి. ఇప్పుడు అందుతున్న రెండో ప్యాకేజీతో ప్లాంట్ ఆర్థికంగా మరింత బలోపేతం కానుంది.ప్రస్తుతం విశాఖ స్టీల్‌ప్లాంట్‌లోని మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లు పూర్తిస్థాయిలో పనిచేస్తున్నాయి. దీనివల్ల ఉక్కు ఉత్పత్తి మరియు అమ్మకాలు గణనీయంగా పెరిగాయి. ప్లాంట్ కార్యకలాపాలు ఇప్పుడిప్పుడే స్థిరపడుతున్న తరుణంలో, కేంద్రం అందిస్తున్న ఈ రెండో విడత సాయం ప్లాంట్ మనుగడకు అత్యంత కీలకం కానుంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కేంద్రంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ స్టీల్‌ప్లాంట్ సమస్యలను పరిష్కరిస్తోంది. ఉక్కు కార్మికుల ఆందోళనలు, ప్లాంట్ ప్రైవేటీకరణ అంశాల నేపథ్యంలో కేంద్రం వరుసగా ఇస్తున్న ఈ ప్యాకేజీలు కార్మికుల్లో ప్రజల్లో కొత్త ఆశలు చిగురింపజేస్తున్నాయి.

## ఫలించిన ఉత్తరాంధ్ర ప్రజలు ఆకాంక్ష..రైల్వే జోన్‌కు గెజిట్ విడుదల చేసిన కేంద్రం. బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి



రామచంద్రారెడ్డి.మార్కాపురం మే 5 ( శ్రీ చక్ర)మార్కాపురం: తెలుగు ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న విశాఖ సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటు దిశగా కీలక ముందడుగు పడిందని. కేంద్ర ప్రభుత్వం విశాఖపట్నం కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌కు సంబంధించిన అధికారిక గెజిట్‌ను విడుదల చేయడం చారిత్రాత్మక నిర్ణయమని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. జూన్ 1 వ తేదీ నుంచి ఈ కొత్త రైల్వే జోన్ పూర్తిస్థాయిలో కార్యకలాపాలు.ప్రారంభించనుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రైల్వే జోన్ సాధనలో కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేసిందని, ముఖ్యంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. రైల్వే జోన్ ఏర్పాటుకు సంబంధించి పలుమార్లు కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి, ఈ ప్రాజెక్టు సాధన కోసం కృషి చేశారని అన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ఆయన చేసిన ప్రయత్నాలు ఫలితాన్నిచ్చాయని పేర్కొన్నారు.అలాగే దేశ అభివృద్ధికి కట్టుబడి ఉన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం, తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి కూడా సమాన ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటు ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే జోన్ కు అనుబంధంగా మౌలిక సదుపాయాలు మరింత బలోపేతం అవుతాయని, పరిశ్రమలు, వాణిజ్యం, ఉపాధి అవకాశాలు విస్తృతంగా పెరుగుతాయని అన్నారు. ఈ రైల్వే జోన్ స్థాపనతో విశాఖపట్నం దేశంలో ముఖ్యమైన రైల్వే కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని, రాష్ట్ర ఆర్థిక ప్రగతికి ఇది ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రాంతీయ అసమానతలను తగ్గిస్తూ, ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఇది ఎంతో తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఈ చారిత్రాత్మక నిర్ణయం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ కి, మంత్రి నారా లోకేష్ కి బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు

## సిఐ నీ మర్యాదపూర్వకంగా కలసిన బిజెపి నాయకులు

మార్కాపురం మే 5 ( శ్రీ చక్ర)మార్కాపురం పట్టణ నూతన సీఐ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అల్తాఫ్ హుస్సేన్ ను నేడు సర్కిల్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి అభినందనలు తెలియజేసిన భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొంతల కృష్ణ జాతీయ కౌన్సిల్ నెంబర్ శాసనసభ రోజుని పాల్గొనడం జరిగింది అనంతరం పోలీస్ స్టేషన్ కు వచ్చిన మహిళలకు సత్వరం న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు .



# మళ్లీ తెరపైకి నక్ష ప్రాజెక్ట్

విజయవాడ, మే 5 సొంత ఇల్లు అనేది సగటు మనిషి జీవితకాల కల. రెక్కలు ముక్కలు చేసుకొని సంపాదించిన ఆస్తికి సరైన పత్రాలు ఉంటే ఆ మనశ్శాంతే వేరు. పట్టణాలు, నగరాలలో ఆస్తుల సరిహద్దుల విషయంలోనో యాజమాన్య హక్కుల విషయంలో తరచూ ఏదో ఒక వివాదం తలెత్తుతుంది. పాతకాలపు రికార్డులు, అస్పష్టమైన కొలతలు సామాన్యులను కోర్టుల చుట్టూ, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుతుంటాయి. ఈ గందరగోళానికి తెరదించి, ప్రతి చదరపు అడుగు భూమికి డిజిటల్ గుర్తింపునివ్వాలనే సంకల్పం ఇప్పుడు కార్యరూపం దాలుస్తోంది. ఆకాశం నుంచి డ్రోన్ల నిఘా, భూమిపై అత్యాధునిక సాంకేతికత మేళవింపుతో సాగుతున్న బృహత్తర ప్రక్రియ, పట్టణ వాసుల ఆస్తి హక్కులకు రక్షణ కవచంలా మారబోతోంది. అటకెక్కిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టు మళ్లీ వెలుగులోకి రావడం, లక్షలాది మంది ఇళ్ల యజమానుల్లో కొత్త ఆశలు రేకెత్తిస్తోంది. 'నక్ష' ప్రాజెక్టుకు పునర్జీవం నగరాలు, పట్టణాల్లో ప్రజల ఇళ్లు, భూములకు అధికారికంగా 'ప్రాపర్టీ కార్డులు' జారీ చేసే లక్ష్యంతో కేంద్రం ప్రారంభించిన 'నక్ష' ప్రాజెక్టు పనులు ఆంధ్రప్రదేశ్ లో ప్రారంభం కానున్నాయి. గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పక్కన పెట్టగా ప్రస్తుత ప్రభుత్వం కేంద్రంతో సంప్రదింపులు జరిపి, ప్రాజెక్టును తిరిగి పట్టాలెక్కించేందుకు సిద్ధమైంది. గ్రామాల్లో అమలు చేస్తున్న 'స్వామిత్వ' తరహాలోనే, పట్టణ ప్రాంతాల్లో కూడా డ్రోన్ సర్వే, జీఐఎస్ టెక్నాలజీ ఆధారంగా ప్రతి ఆస్తిని డిజిటలైజ్ చేయాలని నిర్ణయించారు. దీనివల్ల ఆస్తుల వివరాల్లో పారదర్శకత పెరగడమే కాకుండా, యజమానులకు పూర్తి స్థాయి భద్రత లభిస్తుంది. తొలి దశలో రాష్ట్రంలోని ఒంగోలు, అనంతపురం, నెల్లూరు, కర్నూలు, గుంటూరు, కాకినాడ, తిరుపతి, ఏలూరు, మంగళగిరి-తాడేపల్లితో పాటు కుప్పం వంటి ప్రధాన నగరాలు, పట్టణాలను ఈ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారు. గతంలో డ్రోన్ సర్వే వరకు పనులు జరిగినప్పటికీ, కీలకమైన క్షేత్ర స్థాయి పరిశీలన, రికార్డుల క్రోడీకరణ, మ్యాపింగ్ వంటి పనులను గత పాలకులు విస్మరించారు. ఫలితంగా ప్రజలకు అందాల్సిన ప్రాపర్టీ కార్డులు అటకెక్కాయి. ఇప్పుడు ప్రభుత్వం 2027, మార్చి నాటికి ఈ ప్రక్రియ పూర్తి చేయాలని లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఇతర రాష్ట్రాలు కార్డుల జారీలో ముందంజలో ఉన్న నేపథ్యంలో, మన రాష్ట్రంలోనూ పనులను వేగవంతం చేయాలని యోచిస్తున్నారు. . ఈ ప్రాపర్టీ కార్డు కేవలం కాగితపు ముక్క కాదు.. ఇవి డిజిటల్ పవర్ హౌస్‌లా పనిచేస్తాయి. కార్డుపై ఉండే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయగానే ఆ ఆస్తికి సంబంధించిన పూర్తి జాతకం కనిపిస్తుంది. ఎవరు యజమాని? భవనం విస్తీర్ణం ఎంత? ఖాళీ స్థలం ఎంత? వంటి వివరాలన్నీ నిక్షిప్తమై ఉంటాయి. దీనివల్ల భవిష్యత్తులో ఆస్తుల కొనుగోలు, అమ్మకాల సమయంలో మోసాలకు ఆస్కారం ఉండదు. రిజిస్ట్రేషన్,

మ్యూటేషన్ ప్రక్రియలు మునుపటి కంటే సులభతరం అవుతాయి. ప్రాపర్టీ కార్డులు ఉన్నవారికి బ్యాంకులు రుణాల జారీలో ప్రాధాన్యతనిస్తాయని అధికారులు చెబుతున్నారు కేవలం వ్యక్తిగత ప్రయోజనాలే కాకుండా, పట్టణాల అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడానికి కూడా ఈ సర్వే డేటా ఎంతో ఉపయోగపడుతుంది. ఏ ప్రాంతంలో ఎంత ఆస్తి ఉంది, ఎక్కడ రోడ్ల విస్తరణ అవసరం, పౌర వసతుల కల్పన ఎక్కడ జరగాలి వంటి అంశాలపై స్పష్టమైన అవగాహన కలుగుతుంది. ఆస్తుల క్రయవిక్రయాల్లో తలెత్తే లిటిగేషన్లకు ఈ కార్డు శాశ్వత పరిష్కారం. ప్రాపర్టీ కార్డుల ద్వారా లభించే కీలక ప్రయోజనాలు క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా ఆస్తుల వివరాల తక్షణ లభ్యత. భూమి, భవనం విస్తీర్ణం, యాజమాన్య హక్కులపై స్పష్టత. రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ప్రక్రియలో వేగం, పారదర్శకత. ఈ కార్డుల ఆధారంగా బ్యాంకుల నుంచి సులభంగా రుణాలు పొందే వెసులుబాటు. ఆక్రమణలకు తావు లేకుండా ఆస్తుల చుట్టూ డిజిటల్ రక్షణ. మొత్తానికి, ఆగిపోయిన 'నక్ష' ప్రాజెక్టు మళ్లీ పట్టాలెక్కడం పట్టణ వాసులకు పెద్ద ఊరటనిచ్చే అంశం. 2027 నాటికి ప్రతి ఇంటికీ ప్రాపర్టీ కార్డు అందించాలనే లక్ష్యం నెరవేరితే, రాష్ట్రంలో భూ వివాదాలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంది.

# ఏపీలో గునపం- గొడ్డలి రాజకీయాలు

విజయవాడ, మే 5 వైసీపీ రాజకీయ వ్యూహాలు ఏంటో కానీ స్పందించాల్సిన వాటి మీద చాలా లేటుగా రియాక్ట్ అవుతారని అంటారు. అప్పటికే జరగాల్సినది జరిగిపోతుందని కూడా పార్టీలోనూ అంతర్మథనం చెందుతూ ఉంటారు. ప్రభుత్వంలో ఉన్నపుడు కానీ అంతకు ముందు విపక్షంలో ఉన్నపుడు కానీ ప్రత్యర్ధులు చేసే ఘాటు విమర్శల మీద వెంటనే రియాక్ట్ కాకపోవడం వల్ల భారీ మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వచ్చిందని వైసీపీ నేతలు గుర్తు చేసుకుంటూ ఉంటారు. రాజకీయాల్లో టైం టైమింగ్ ఈ రెండూ చాలా ముఖ్యం. ఈ విషయంలో వైసీపీ ఎపుడూ వెనకబాటుతోనే ఉంటోంది అని అంటున్నారు. తెలుగుదేశం పార్టీ వైసీపీని విమర్శించే విషయంలో ఎప్పటికప్పుడు కొత్త వ్యూహాలతో సిద్ధంగా ఉంటుంది. అధికారంలో వైసీపీ ఉన్నప్పుడు అయిదేళ్ళూ జగన్ ని సైకో అంటూ వైసీపీని సైకో పార్టీ అని విపరీతంగా టీడీపీ ప్రచారం చేసింది. దానిని వైసీపీ సీరియస్ గా తీసుకోలేదు, ఫలితాలు వచ్చిన తరువాత ఏమి జరిగింది అన్నది బోధపడింది అని అంటున్నారు. ఇపుడు కొత్తగా గొడ్డలి పార్టీ అని వైసీపీకి పేరు పెట్టి టీడీపీ పెద్ద ఎత్తున జనంలోకి దానిని ప్రచారం చేస్తోంది. ఇది చాలా రోజులుగా జరుగుతోంది. అయితే వైసీపీ ఇపుడు ఆలస్యంగా మేలుకొంది. అందుకే వరసబెట్టి తమ పార్టీకి చెందిన మాజీ మంత్రుల చేత కౌంటర్లు ఇప్పిస్తోంది. ఇక మాజీ మంత్రి నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధనరెడ్డి తాజాగా మీడియాతో మాట్లాడుతూ తమది గొడ్డలి పార్టీ అని ప్రచారం చేస్తున్న చంద్రబాబు మీద తీవ్ర విమర్శలు చేశారు. మామ పార్టీకి గునపం పెట్టి వెన్నుపోటు పొడిచింది బాబు కాదా అని ప్రశ్నించారు. ఆ మీదట ప్రతీ ఎన్నికల్లో ప్రజలకు హామీలు ఇవ్వడం వాటిని నెరవేర్చకుండా గునపంతో జనాలను వెన్నుపోటు పొడవడం కూడా బాబుకు అలవాటే అని ఆయన ఫైర్ అయ్యారు. మీ పార్టీ గునపం పార్టీ అందుకే గునపం గుర్తునే పెట్టుకోవాలని ఆయన సూచించారు. ఆయన తరహాలో మరింత మంది మాజీ మంత్రులు నాయకులు కూడా టీడీపీ మీద విమర్శలు చేస్తున్నారు.ఈ తరహా విమర్శలు కానీ ప్రచారం కానీ న్యూట్రల్ సెక్షన్లలో తీవ్రమైన ప్రభావం చూపిస్తాయని అంటున్నారు విద్యావంతులు మేధావులు అలాగే చదువరులు ఉద్యోగస్తులు తటస్థులలో వీటి మీద చర్చ సాగుతూ ఉంటుంది. ఈ సెక్షన్లు ఎన్నికల సమయంలో కీలకంగా మారుతారు. మౌత్ పబ్లిసిటీ ద్వారా వీరి అభిప్రాయాలు మిగిలిన జనాలకు చేరి ఫలితం మీద పడుతుంది అన్న విశ్లేషణలు ఉన్నాయి.టీడీపీ వైసీపీ విషయంలో ఎప్పటికపుడు కొత్త ఎత్తుగడలతో ముందుకు సాగుతోంది. కానీ వైసీపీ మాత్రం ఇవేమీ పట్టినట్లుగా ఉండడం వల్ల ఇబ్బంది పడుతోంది అని ఆ పార్టీ నాయకులు అంటున్నారు.సరికొత్త ప్రభుత్వం శ్రీకారం.. ఇపుడు గొడ్డలి అంటే వైసీపీ గుర్తుకు వచ్చేలా ఉధృతమైన ప్రచారం సాగిన నేపథ్యంలో వైసీపీ గునపం అని వెన్నుపోటు అని టీడీపీ కౌంటర్లు వేస్తోంది.జనంలోకి ఏ మేరకు వెళ్తాయి ఒక వేళ వెళ్తే ఈ రెండింటి మీద జనాలలో చర్చ జరిగి వారు ఏ వైపు మొగ్గు చూపిస్తారు అన్నది చూడాల్సి ఉంది. ఇవన్నీ పక్కన పెడితే గొడ్డలి పార్టీ అని అంటూంటే వైసీపీకి ఎక్కడో గట్టిగా గుచ్చుకుంటోంది అని అంటున్నారు. మరి వైసీపీ సున్నితత్వం మీదనే టీడీపీ దెబ్బ కొడుతూ రాజకీయ రచ్చకు తెర తీస్తోందా అన్నదే అసలైన చర్చ.

# అనంతలో యుద్ధవిమానాలు తయారీ

అనంతపురం మే 5 ఏపీకి మరో గుడ్ న్యూస్ అందింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఒక ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ఏర్పాటు కానుంది. యుద్ధ విమానాల తయారీ పరిశ్రమకు డీఆర్డీఓ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రక్షణ రంగంతో పాటు ఏరోస్పేస్ లో ముద్ర చాటుకోనుంది ఏపీ. సత్యసాయి జిల్లాలో ఈ పరిశ్రమ ఏర్పాటు కానుంది. సీఎం చంద్రబాబు ఈ పరిశ్రమకు శంకుస్థాపన చేయనున్నారు. యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమయింది. బెంగళూరుకు అతి సమీపంలో సత్యసాయి జిల్లా ఉండడం కలిసి వచ్చే అంశం. రక్షణ రంగంలో భారీ ప్రాజెక్టు జిల్లాకు కేటాయించడం అనేది విశేషమే. ఈ పరిశ్రమ ఏర్పాటుతో జిల్లా కూడా అభివృద్ధి చెందనుంది. ఉద్యోగ ఉపాధి అవకాశాలు మరింతగా మెరుగు పడనున్నాయి.శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి లో15వేల కోట్ల రూపాయల పెట్టుబడితో ఈ పరిశ్రమ ఏర్పాటు చేస్తున్నారు. ఐదోతరం స్టెల్త్ యుద్ధ విమానాలు ఇక్కడ తయారు చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ ఇక్కడ ప్రాజెక్టు ఏర్పాటుకు ముందుకు వచ్చింది. సీఎం చంద్రబాబు ఈనెల ఈ పరిశ్రమకు సంబంధించి శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టు రాకతో దేశంలో రక్షణ రంగం చిత్రపటంలో శ్రీ సత్య సాయి జిల్లాకు చోటు దక్కనుంది. దేశీయంగా అత్యాధునికంగా యుద్ధ విమానాలను ఇక్కడ తయారు చేయనున్నారు. రక్షణ రంగాలకు సంబంధించి ఇండియన్ ఎయిర్ ఫోర్స్, ఇండియన్ ఆర్మీ తోపాటు నావి ఈ యుద్ధ విమానాలను వినియోగించుకోనున్నాయి. ప్రస్తుతం వినియోగిస్తున్న సుఖోయ్ ఎస్ యు-30 యుద్ధ విమానాలకు ప్రత్యామ్నాయంగా ఇక్కడ అత్యాధునిక విమానాలను తయారు చేయనున్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టు కోసం 600 ఎకరాల భూమిని డీఆర్డీఓకు కేటాయించింది రాష్ట్ర ప్రభుత్వం. అవసరార్థం మరో నాలుగు వందల ఎకరాలను అందుబాటులో ఉంచింది. 2029 నాటికి తొలి విమానాన్ని ఆవిష్కరించాలన్నది లక్ష్యం. 2035 నాటికి పూర్తిస్థాయిలో విమాన తయారీ ఉత్పత్తులను అందుబాటులోకి తేవాలన్నది టార్గెట్.శ్రీ సత్య సాయి జిల్లాలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఏర్పాటు అవుతుండడం శుభపరిణామం. ముఖ్యంగా రక్షణ శాఖతోపాటు ఏరోస్పేస్ రంగానికి హబ్ గా మారుతోంది జిల్లా. ఇప్పటికే పాలసముద్రం సమీపంలో 500 కోట్ల రూపాయల పెట్టుబడితో భారత్ ఎలక్ట్రానిక్ లిమిటెడ్ 1000 ఎకరాల్లో డిఫెన్స్ సిస్టం ఇంటిగ్రేషన్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేసింది.


# కలెక్టర్ వైఖరితో రెవెన్యూ శాఖలో వణుకు

తిరుపతి, మే 5 ఆ జిల్లా కలెక్టర్ అందరికీ ఒకే రాజకీయ నాయకులు సహా అన్ని వర్గాలు ఇబ్బంది లేదంటున్నాయిగానీ ఒక గవర్నమెంట్ డిపార్ట్‌మెంటే వద్దనుకుంటోందట. సాధారణంగా? ఎమ్మెల్యేలకు, కలెక్టర్లకు వివిధ అంశాలకు సంబంధించిన అభిప్రాయ భేదాలు వస్తుంటాయి. పరిష్కారం ఫైళ్లలో కాదు, ఫీల్డ్‌లో ఉండాలన్న లక్ష్యంతో పని చేస్తున్నట్టు జిల్లాలో చెప్పుకుంటున్నారు. అదే సమయంలో ఏళ్ళ తరబడి అవినీతి అరచేతి మందాన పేరుకుపోయి, నిర్లక్ష్యం నిలువెత్తునా పేరుకుపోయిన ప్రభుత్వ విభాగాల తుప్పు వదిలించే పని కూడా మొదలుపెట్టారట వెంకటేశ్వర్. ఆయన చర్యలతో ముఖ్యంగా రెవెన్యూ శాఖలో ఎప్పుడూ లేని విధంగా ఒక రకమైన వణుకు మొదలైందని చెప్పుకుంటున్నారు.కలెక్టర్ ఎప్పుడు, ఏ రూపంలో ఏ ఆఫీసుపై రైడ్ చేస్తారో తెలియక రెవెన్యూ అధికారులు వణుకుతున్నట్టు తెలుస్తోంది. అందుకు ఇటీవల పుల్లంపేట మండలంలో జరిగిన ఘటననే ఉదాహరణగా చెబుతున్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఒక మాజీ సైనికుడి భూ సమస్య పరిష్కారం విషయంలో జరిగిన జాప్యాన్ని తీవ్రంగా పరిగణించారట కలెక్టర్. ఆ మాజీ సైనికుడు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో? వెంటనే స్పందించిన కలెక్టర్.. తన ఎదురుగానే బాధితుడితో తహసీల్దారుకు ఫోన్ చేయించారు. అట్నుంచి అత్యంత నిర్లక్ష్యంగా సమాధానం రావడంతో డైరెక్ట్‌గా కాల్‌లోకి వచ్చిన కలెక్టర్ బాధితుడికి న్యాయం చేయకపోగా కబ్జా చేసినవారికి మద్దతు తెలుపుతావా స్పాట్‌లోనే తహశీల్దార్, కలెక్టర్‌ని సస్పెండ్ చేశారు. ఈ ఘటన జిల్లా రెవెన్యూ వర్గాల్లో కలకలం రేపింది. అలాగే వాకాడు తహసీల్దార్‌పై వచ్చిన వేధింపుల ఆరోపణల విషయంలోనూ కఠినంగా వ్యవహరించి, తక్షణమే చర్యలు తీసుకున్నారు. ఇలా.. తిరుపతి జిల్లాలో ఇప్పటిదాకా కొద్దిమంది సస్పెండ్ కాగా చాలామంది అధికారులు బదిలీ అయ్యారు.మరోవైపు కేవలం ఆర్డర్లు వేయడమే కాకుండా బైక్‌ల మీద పర్యటిస్తూ, గ్రౌండ్ లెవల్‌లో ఏం జరుగుతోందో కూడా కలెక్టర్ తెలుసుకోవడం రెవెన్యూ సిబ్బందికి మింగుడు పడటం లేదట. ఇక పొలిటికల్ సర్కిల్స్‌లోనూ వెంకటేశ్వర్ గురించి ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. సాధారణంగా ఎమ్మెల్యేలకు, కలెక్టర్లకు మధ్య ఏదో ఒక విషయంలో గ్యాప్ ఉంటుంది. ఇదే జిల్లాలో గతంలో అలాంటివి జరిగాయి కూడా. కానీ? ఇప్పుడు సీన్ రివర్స్‌లో ఉందట. పలువురు ఎమ్మెల్యేలే స్వయంగా ఈమధ్య జరిగిన ఓ సమావేశంలో మాకు ఈ కలెక్టరే కావాలని సీఎంని కోరినట్టు తెలిసింది. నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులు, రోడ్ల నిర్మాణం వేగంగా జరుగుతుండటంతో పాటు ఎమ్మెల్యేల పనులు కూడా ఎక్కడా పెండింగ్ ఉండటం లేదని చెప్పుకుంటున్నారు. అయితే రాజకీయ సిఫార్సులకంటే రూల్స్‌కే ప్రాధాన్యం ఇస్తున్నారంటూ ఒకరిద్దరికి లోలోపల అసంతృప్తిగా ఉన్నా? ఓవరాల్‌గా చూసుకున్నప్పుడు ఓకే అనుకుంటూ బయటికి ఏమీ అనలేకపోతున్నారట. ఇక లా అండ్ ఆర్డర్ విషయంలోనూ ఎస్పీ సుబ్బారాయుడుతో కలిసి పని చేస్తున్న వ్యవహారం చర్చనీయాంశం అయింది.రోడ్డు ప్రమాదాల నివారణ కోసం 14 గంటల బస్సు యాత్రలు చేపట్టడం, గంజాయి కట్టడికి చర్యలు, 20కోట్ల విలువైన గంజాయి కాల్చివేత లాంటి వ్యవహారాల్లో కలెక్టర్, ఎస్పీ సమన్వయంతో పని చేస్తున్నారు. ఇక టీటీడీ బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి లాంటి భారీ కార్యక్రమాల్లోనూ ప్రోటోకాల్‌కే పరిమితం కాకుండా అన్నిటిలో జోక్యం చేసుకుంటున్నారు. టీటీడీలోనూ లా అండ్ ఆర్డర్ విషయంలో కలెక్టర్ చొరవ చూపిస్తున్నారు. మొత్తం మీద అందరూ తిరుపతి కలెక్టర్ ఓకే అంటుంటే సొంత రెవెన్యూ డిపార్ట్‌మెంట్ మాత్రం మాకొద్దు బాబోయ్ ఈ ఆఫీసర్ అంటూ గగ్గోలు పెట్టడం ఆసక్తికరంగా మారింది. సార్.. కాస్త వేగం తగ్గించాలి.. ఆకస్మిక తనిఖీలు ఆపాలంటూ కలెక్టరేట్ గోడల మధ్య గుసగుసలు వినిపిస్తున్నాయటా. కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో మార్కులు పడ్డా, ఎమ్మెల్యేల మద్దతు ఉన్నా.. రెవెన్యూ వర్గాల్లో అసహనం ఆయనపై ఎలాంటి ప్రభావం చూపుతుందనేది ప్రస్తుతానికి సస్పెన్స్.

# సర్కారీ స్కూళ్లపై టీడీపీ పబ్లిక్ స్టంట్

గుంటూరు మే 5 జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు.. ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియాన్ని ప్రవేశపెట్టామని వైసిపి గొప్పగా చెప్పుకుంది. తన అనుకూల మీడియాలో గొప్పగా రాసుకుంది. ఓ పాఠశాల విద్యార్థులతో ఇంగ్లీష్ పాఠాలను బట్టి పట్టించి.. జగన్ ముందు వల్లె వేయించింది. ఆ విద్యార్థులు మాట్లాడే తీరు.. వ్యవహరిస్తున్న తీరు ఒక రకంగా పిఆర్ స్టంట్ లాగా అనిపించింది. నిజానికి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఇంగ్లీష్ మాట్లాడడం మంచిదే. కాకపోతే ఏదో మొక్కుబడి వ్యవహారం లాగా దానిని మార్చడమే అసలైన ఇబ్బంది. వైసిపి దానిని చేసింది. దాని వెనుక ఉన్న అసలు కోణాన్ని నాడు టిడిపి బయట పెట్టింది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీలో విద్యా వ్యవస్థను పూర్తిగా గాడిలో పెట్టేందుకు లోకేష్ ప్రణాళికలు రూపొందించారు. ఉపాధ్యాయులపై ఒత్తిడి లేకుండా.. స్వేచ్ఛాయుత వాతావరణంలో పని చేసేలా ప్రణాళికలు రూపొందించారు. మెరుగైన ఫలితాలు సాధ్యం కావాలని వారికి పదే పదే చెప్పేవారు. అలాగని బండెడు చాకిరి చేయాలని అనేవారు కాదు. అందువల్లే ఏపీలో ఈసారి పది ఫలితాలు రికార్డు స్థాయిలో వచ్చాయి. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అంతకుమించి అనే స్థాయిలో మార్కులు సాధించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన మార్పులకు నిదర్శనంగా నిలిచారు.ఆమధ్య ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మాక్ అసెంబ్లీ నిర్వహించింది. కొంతమంది విద్యార్థులను ఈ కార్యక్రమానికి ఎంపిక చేసింది అందులో కొంతమంది విద్యార్థులు ఎమ్మెల్యేలుగా.. ప్రతిపక్ష పార్టీకి సంబంధించిన నాయకులుగా.. ముఖ్యమంత్రిగా.. మంత్రులుగా వ్యవహరించారు. మాక్ అసెంబ్లీలో స్పీకర్ పాత్రలో నటించిన స్వాతి ఇటీవల టెన్త్ ఫలితాలలో టాప్ ర్యాంక్ సాధించింది. ఆమె ఏకంగా 594 మార్కులు పొందింది. ఉప ముఖ్యమంత్రిగా వ్యవహరించిన వీర ఉదయశ్రీ 592 మార్కులు సాధించింది. ప్రతిపక్షపాత్రలో నటించిన సౌమ్య 571 మార్కులు పొందింది. ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా వ్యవహరించినవారు 580 కి పైగా మార్కులు సాధించారు.ఇదంతా కూడా నారా లోకేష్ ముందు చూపుకు నిదర్శనం. ఎందుకంటే పాఠశాలలోనే దేశ భవిష్యత్తు నిర్మితమవుతుంది. పాఠశాలలలోనే విద్యార్థుల ప్రతిభ వెలుగులోకి వస్తుంది. దీనిని పూర్తిగా నమ్మిన లోకేష్.. అద్భుతమైన ప్రణాళికలు రూపొందించారు. విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చారు.

# పరగడుపునే అల్లం రసాన్ని తాగండి- డయాబెటిస్, హైబీపీకి చెక్..!!




అల్లం ప్రతీ ఇంటా ఉంటుంది. ఆహార పదార్థాల్లో ఎక్కువగా వినియోగిస్తాం. అల్లం రుచి.. వాసన మాత్రమే కాదు. ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. ఆయుర్వేద ప్రకారం అల్లంకు ఎంతగానో ప్రాము ఖ్యత ఉంది. పలు రకాల ఔషధాల తయారీకి కూడా అల్లాన్ని ఉపయోగిస్తుంటారు. రోజూ ఉదయం పరగడుపునే 1 టీస్పూన్ అల్లం రసం సేవిస్తే ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. అల్లంలో ఉండే అనేక సమ్మేళనాలు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. జీర్ణ వ్యవస్థ మొదలు రక్తపోటు నియంత్రణ వరకు అల్లం మేలు చేస్తుందని చెబుతున్నారు. అల్లంలో ఉన్న ఔషధ గుణాలు పలు రకాల అరోగ్య సమస్యల పరిష్కారినికి మేలు చేస్తాయి. అల్లం రసం తాగడం వల్ల జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. దీంతో జీర్ణ శక్తి పెరుగుతుంది. అల్లంలో జింజరాల్స్, షోగోల్స్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి ఆహారం సులభంగా కదిలేలా చేస్తాయి. దీంతో ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అలాగే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణశక్తి పెరుగుతుంది. కడుపు ఉబ్బరం, అజీర్తి, గ్యాస్, పొట్టలో అసౌకర్యం వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. మెటబాలిజం కూడా పెరుగుతుంది. అధిక బరువు తగ్గటానికి అ?లం దోహదం చేస్తుంది. అల్లం రసాన్ని పరగడుపునే సేవిస్తుంటే అందులో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు వాపులు, నొప్పులను తగ్గిస్తాయి. ఆర్థరైటిస్ సమస్యలు ఉన్నవారికి అల్లం రసంతో ఉపశమనం ఉంటుంది. అల్లంలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ ఫ్లామేటరీ సమ్మేళనాలు అధికంగా ఉండడం వల్ల ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూ లించి శరీర రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. ఇన్‌ఫెక్షన్లు, రోగాలకు శరీరం వ్యతిరేకం గా పోరాడుతుంది. అల్లం రసం సేవించడం వల్ల శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయో గించుకుంటుందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయ. ఫలితంగా షుగర్ లెవల్స్ తగ్గుతాయి. ఇక, అల్లం రసం తాగడం వల్ల శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ నియంత్రణలోకి వస్తుంది చెబుతున్నారు. అల్లంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. శరీరంలోని అంతర్గత వాపులు తగ్గిపోతాయి. దీంతో రోజంతా ఉత్సాహంగా ఉంటారు. ఇలా అల్లం రసం ద్వారా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు

# గ్లకోమా ఎందుకు వస్తుంది? ఎంత డేంజర్ ?



గ్లకోమా... ఒక ముఖ్యమైన కంటి పరిస్థితి. ఇది ప్రారంభంలో పరిష్కరించకపోతే దృష్టి నష్టానికి దారితీస్తుంది. గ్లకోమా విషయంలో ప్రతి ఒక్కరిలోను కచ్చితంగా అవగాహన అవసరం. అసలు గ్లకోమా ఎందుకు వస్తుంది? ఏ కారణంతో గ్లకోవూ వస్తుంది? గ్లకోమా వచ్చినప్పుడు ఎటువంటి జాగ్రత్తలు పాటించాలి? నివారణ పద్ధతులు ఏమిటి? వంటివి ప్రతి ఒక్కరు కచ్చితంగా తెలుసుకోవాలి. గ్లకోమా వస్తే దృష్టి నష్టం గ్లకోమా అంటే కంటి నరాలు దెబ్బ తినడం వల్ల కలిగే వ్యాధుల సమితి. ఇది కంటి నరం నుండి మెదడుకు సమాచారాన్ని పంపుతుంది. ఒకవేళ ఇది దెబ్బతింటే అది దృష్టి నష్టానికి దారి తీస్తుంది. సాధారణంగా కంటి లోపల ఒత్తిడి పెరగడం వల్ల కంటి లోపల నరాలు దెబ్బ తినడం వల్ల ఈ సమస్య వస్తుంది. గ్లకోవూ సమస్య వస్తే రోగి ఒక్కసారిగా కంటి చూపును కోల్పోయే ప్రమాదం ఉంటుంది. గ్లకోవూ వచ్చేది ఈ కారణాలతో కాబట్టి ఈ కంటి సమస్యను అస్సలు నిర్లక్ష్యం చేయకూడదు. తరచుగా కంటి అధిక ఒత్తిడి కారణంగా గ్లకోమా వస్తుంది. దీనికి చికిత్స చేయకపోతే ఊహించని నష్టం కలుగుతుంది. ముఖ్యంగా గ్లకోమా సమస్య వచ్చినప్పుడు దృష్టి మసకబారినట్టు కనిపిస్తుంది. లైట్ చుట్టూ హాలోగా, అలాగే పరిధి దృష్టి కూడా క్రమంగా కోల్పోవడం కనిపిస్తుంది. సాధారణ కంటి పరీక్షల ద్వారా ప్రారంభ గుర్తింపు చేసినట్లయితే దీనిని సమర్థవంతంగా నిర్వహించడానికి వీలవుతుంది. ఖనీలివతీవట ః  గ్లకోమా విషయంలో వీరు జాగ్రత్త 45 ఏళ్ళు పైబడిన వారిలోనూ అలాగే ఫ్యామిలీ హిస్టరీలో గ్లకోమా ఉన్న వారిలోనూ గ్లకోమా విషయంలో అప్రమత్తంగా ఉండాలి. సమతుల్యమైన ఆహారం తీసుకోవడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని నిర్వహించడం, కంటి ఒత్తిడిని నిర్వహించడంలో మరియు ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. చాలామందిలో ప్రారంభ దశలో గ్లకోమా లక్షణాలు కనిపించవు. చూపు మసకబారటం, చుట్టుపక్కల దృశ్యం కనిపించకపోవడం, కాంతి వలయాలు కనిపించడం వంటి లక్షణాలు మాత్రమే కనిపిస్తాయి గ్లకోమాను ఇలా గుర్తిస్తారు ఇక తీవ్రమైన గ్లకోమా లో కంటి నొప్పి, తలనొప్పి, వికారం మరియు వాంతులు కూడా కనిపిస్తాయి. కొన్ని సందర్భాలలో లక్షణాలు లేకపోయినా సాధారణ కంటి పరీక్షల ద్వారా గుర్తించవచ్చు. కంటి ఒత్తిడిని కొలవడం, కంటి నరాలను పరిశీలించడం మరియు దృష్టి క్షేత్రాన్ని పరీక్షించడం ద్వారా గుర్తిస్తారు. గ్లకోమా ని గుర్తించి చికిత్స చేయకపోతే దృష్టి నష్టపోయే ప్రమాదం ఉంటుంది. కనుక గ్లకోమా విషయంలో కచ్చితంగా జాగ్రత్తగా ఉండాలి.

# కీళ్ళ నొప్పులతో ఈ ఆహారాలు తింటున్నారా? నరకం చూస్తారు జాగ్రత్త!



చాలామంది ప్రస్తుత సమాజంలో కీళ్లనొప్పులతో బాధపడుతున్నారు. శరీరంలోని రెండు ఎముకల జాయింట్ల వద్ద కలిగే నొప్పి, మంట, వాపు వంటి వాటిని కీళ్ళనొప్పులుగా చెప్తారు. వీటినే ఆర్థరైటిస్ అంటారు. ప్రస్తుతం చాలా తీవ్రమైన కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వారు ఆహారం విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. కీళ్ల నొప్పులు ఉన్నవారు వాటిని తగ్గించుకోవడానికి వైద్యుల వద్దకు వెళ్లి చికిత్స తీసుకోవడం మాత్రమే కాకుండా ఆహారపు అలవాట్లను, జీవనశైలిని మార్చుకోవాలి. కీళ్ళ నొప్పులు ఉంటే ఈ ఆహారాలు తినొద్దు ముఖ్యంగా కొన్ని రకాల ఆహారాలను తింటే కీళ్ల నొప్పులు మరింత తీవ్రతరమై జీవితం దుర్భరంగా మారుతుంది. కీళ్ల నొప్పులు ఉన్నవారు ఎటువంటి ఆహారాలను నివారించడం మంచిది. ఏమి తినకుండా ఉంటే కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది అనేది ప్రస్తుతం తెలుసుకుందాం. కీళ్ల నొప్పులతో బాధపడేవారు ప్రాసెస్ చేసిన ఆహారాలను అస్సలు తినకూడదు. ఈ ఆహారాలతో కీళ్ళనొప్పులు తీవ్రం చక్కెర అధికంగా ఉండే ఆహారాలను, డీప్ ఫ్రై చేసిన ఆహారాలను, జంక్ ఫుడ్స్ ను తినకుండా ఉండడం మంచిది ఈ ఆహారాలతో కీళ్ల నొప్పులు తీవ్రతరం అవుతాయి. రెడ్ మీట్ ను, వేయించిన ఆహారాలను అస్సలు తీసుకోకూడదు. ఈ ఆహారాలలో చక్కెర, ఉప్పు మరియు అనారోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి నొప్పిని, వాపును పెంచుతాయి. ఇవి తీసుకున్నా సరే కీళ్ళ నొప్పులు బాధిస్తాయి... జాగ్రత్త అంతేకాదు కీళ్ల నొప్పులు ఎక్కువగా ఉన్నవారు కొన్ని పాల ఉత్పత్తులను తీసుకోకుండా ఉంటే మంచిది .ముఖ్యంగా జున్ను, వెన్న వంటి వాటిని తినకుండా ఉంటే మంచిది. ఇవి కీళ్ల నొప్పులను మరింత పెంచుతాయి. మద్యం తీసుకోవడం వల్ల కూడా కీళ్ల నొప్పులు, వాపులు పెరుగుతాయి. మద్యం తీసుకుంటే ఇతర అనారోగ్య సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉంటుంది. కనుక కీళ్ల నొప్పులతో బాధపడేవారు వీటిని తీసుకోకుండా ఉంటేనే మంచిది. 5 ఉప్పు, సంతృప్త కొవ్వులు, ప్యూరిన్ ల విషయంలో జాగ్రత్త అంతేకాదు తీసుకునే ఆహారంలో అధికంగా ఉప్పు ఉన్నా, అధికంగా సంతృప్త కొవ్వులు ఉన్నా, అధికంగా ప్యూరిన్ లు ఉన్న ఆహారం తీసుకుంటున్నా ఇవి కీళ్లనొప్పుల సమస్యను మరింత పెంచుతాయి. కూల్ డ్రింకులు కూడా కీళ్ల నొప్పుల ప్రమాదాన్ని పెంచుతాయి. కనుక కీళ్ల నొప్పులతో బాధపడేవారు ఈ ఆహారాలకు దూరంగా ఉంటేనే మంచిది.

# బ్రౌన్ రైస్ అందరూ తినొచ్చా, ఏది బెస్ట్ – వీరు దూరంగా ఉండాల్సిందే..!!

తెల్ల బియ్యం.. బ్రౌన్ రౌస్. ఈ రెండింట్లో ఆరోగ్యానికి ఏది మంచింది. ఈ మధ్య కాలంలో బ్రౌన్ రైస్ వినియోగం బాగా పెరిగింది. ఆరోగ్య పరంగా బ్రైన్ రైస్ మంచి ఫలితాలు ఇస్తుందనేది నిపుణులు చెబుతున్న మాట. ఇది రక్తంలో చక్కెరను నియంత్రించడంలో, ప్రీడయాబెటిస్ లక్షణాలను నివారించడానికి సహాయపడుతుందని పేర్కొన్నారు. డయాబెటిస్ వ్యాధిగ్రస్తులకు తెల్ల బియ్యం కంటే బ్రౌన్ రైస్?ను వైద్యులు సిఫార్స్ చేస్తుంటారు. ఎందుకుంటే బ్రౌన్ రైస్ ఆరోగ్యకరమైనదిగా పరిగణించడానికి ప్రధాన కారణాల్లో ఫైబర్ కంటెంట్ అని నిపుణులు చెబుతున్నారు. ఒక కప్పు బ్రౌన్ రైస్?లో 3.5 గ్రాముల ఫైబర్ ఉంటే తెల్లబియ్యంలో 0.6 గ్రాముల ఫైబర్ మాత్రమే ఉంటుంది. బ్రౌన్ రైస్ జీర్ణం కావడానికి చాలా సమయం పడుతుం దని, రోజంతా కడుపు నిండిన అనుభూతి కలుగుతుందని పేర్కొన్నారు. దీంతో బరువు అదుపులో ఉంటుంది. బ్రౌన్ రైస్?లో మెగ్నీషియం, ఫాస్పరస్, మాంగనీస్ వంటి పోషకాలతో పాటు నియా సిన్, థయామిన్ వంటి విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. డయాబెటిస్ ఉన్న వారికి ఇది మంచి పోషక ఆహారం గా నిపుణులు సూచిస్తున్నారు. బ్రౌన్ రైస్ లో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగి ఉంటుంది. తెల్ల బియ్యం తినడం వల్ల టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది,


# ఈ సీజన్ లో డయాబెటిస్ రోగులకు సూపర్ పండు ఇదే!



నేరేడు పండు.. వర్షాకాలంలో దొరికే అద్భుతమైన పండు. చాలామంది డయాబెటిస్ బాధితులు ఏ పండ్లు తినాలి అని ఆలోచిస్తూ ఉంటారు. వర్షాకాలంలో దొరికే ఈ సీజనల్ పండు డయాబెటిస్ బాధితులకు ఎంతో బాగా ఉపయోగపడుతుంది. నేరేడు పండు తినడం వల్ల అనేక అనారోగ్య సమస్యల నుంచి బయటపడతారు నేరేడు పండ్లు మధుమేహాన్ని కంట్రోల్ చేయడంతో పాటు బరువు తగ్గడంలో దోహదం చేస్తాయి. నేరేడు పండ్లలో ఫుల్ పోషకాలు ప్రకృతి సిద్ధంగా లభించే నేరేడు పండ్లు మనకు సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇవ్వడానికి ఎంతో బాగా ఉపయోగపడతాయి. నేరేడు పండులో ఫుల్ గా పోషకాలు ఉంటాయి. నేరేడు పండులో విటమిన్ సి, విటమిన్ బి, క్యాల్షియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్, ఐరన్ తో పాటు ఇతర పోషకాలు ఉంటాయి. నేరేడు పండులో పుష్కలంగా ఉండే పోషకాలు మన శరీరానికి కావలసిన ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తాయి. డయాబెటిస్ బాధితులకు బెస్ట్ పండ్లు నేరేడు పండ్లలో ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయం చేస్తుంది. నేరేడు పండు గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండే పండు, కాబట్టి ఇది డయాబెటిస్ పేషెంట్స్ కు ఎంతో బాగా పనిచేస్తుంది. అయినప్పటికీ డయాబెటిస్ పేషెంట్స్ నేరేడు పండ్లను కూడా ఎక్కువ తినకూడదు. 10 నుండి 12 పండ్లను మాత్రమే తినాలి. 5 5 00:03 / 01:59 నేరేడు పండ్లతో ఆరోగ్యం నేరేడు పండ్లను తినడం వల్ల రక్తంలోని హిమోగ్లోబిన్ సమతుల్యం అవుతుంది. నేరేడు పండ్లలో ఉండే విటమిన్ సి కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నేరేడు పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి మన చర్మ ఆరోగ్యాన్ని కాపాడతాయి. సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలని భావించేవారికి నేరేడు పండ్లు ఒక మంచి ఎంపిక. ? నేరేడు పండ్లు ఇలాగే తినాలి నేరేడు పండ్లు మన శరీరంలో వ్యర్థాలను బయటకు పంపించడానికి, కడుపుని శుభ్రం చేయడానికి, జీర్ణశక్తిని మెరుగుపరచడానికి దోహదం చేస్తాయి. అన్నిటికంటే డయాబెటిస్ బాధితులకు ఎంతో బాగా ఉపయోగపడే నేరేడు పండ్లను తినండి అయితే ముఖ్యంగా మితంగా తినాలి అనే విషయాన్ని ప్రతి ఒక్కరు కచ్చితంగా గుర్తు పెట్టుకోండి.

# బెస్ట్ బ్రేక్ ఫాస్ట్ ఈ సీజనల్ ఫ్రూట్స్.. ట్రై చెయ్యండి!

ఆహారంలో సీజనల్ పండ్లకు చాలా ప్రాముఖ్యత ఉంటుంది. సమతుల్యమైన ఆహారం కోసం సీజనల్ పండ్లు తినడం చాలా ముఖ్యం. పండ్లు పోషక విలువలతో నిండినవి. ఇవి మన ఉద్యాన పంటలు సాగు చేసే రైతులకు మద్దతును ఇస్తాయి. మన ఆరోగ్యాన్ని కాపాడుతాయి. అయితే సీజనల్ పండ్లను తినాలనుకునేవారు ప్రతి నెలకు సరైన పండ్లను ఎంచుకోవడంతో పాటు ఉదయం అల్పాహారంగా పండ్లతో ఆహారాన్ని ప్రారంభిస్తే మంచిదని పోషకాహార నిపుణులు చెప్తున్నారు. జనవరి నుండి మార్చి వరకు సిట్రస్ పండ్లు సంవత్సరం మొదటి త్రైమాసికంలో, నారింజలు, ద్రాక్ష పండ్లు మరియు నిమ్మకాయలు వంటి సిట్రస్ పండ్లు సమృద్ధిగా ఉంటాయి. ఈ పండ్లు విటమిన్ అ తో సమృద్ధిగా ఉంటాయి. ఈ పండ్లు రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వాటిని మీ ఆహారంలో చేర్చడం శీతాకాలంలో సాధారణంగా ఉండే జలుబు మరియు ఫ్లూను ఎదుర్కోవడంలో సహాయపడుతుంది. ఇవి మీ ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తాయి. ఏప్రిల్ నుండి జూన్ వరకు బెర్రీలు ఏప్రిల్ నుండి జూన్ వరకు స్ట్రాబెర్రీలు మరియు బ్లూబెర్రీలు వంటి బెర్రీలు అందుబాటులోకి వస్తాయి. ఇవి యాంటీఆక్సిడెంట్లు మరియు ఫైబర్ వంటి వాటితో పుష్కలంగా ఉంటాయి. పుచ్చకాయలు, కర్బూజా పండ్లు కూడా ఈ సీజన్లోకి వస్తాయి. ఇక మామిడి పండ్లు కూడా ఇదే సీజన్ లో వస్తాయి, వీటిని తింటే ఇమ్యూనిటీ పెరుగుతుంది. ఆరోగ్యంగా ఉండటానికి దోహదం చేస్తుంది. జూలై నుండి సెప్టెంబర్: చెర్రీ, ప్లమ్ పండ్లు జులై నుండి సెప్టెంబర్ పీచెస్, ప్లమ్స్ మరియు చెర్రీ పండ్లను తెస్తుంది. ఈ పండ్లు తీపి మరియు రసభరితంగా ఉంటాయి. ఇవి విటమిన్ ం మరియు అని అందిస్తాయి, చర్మ ఆరోగ్యం



మరియు దృష్టిని ప్రోత్సహిస్తాయి.? అక్టోబర్ నుండి డిసెంబర్: ఆపిల్స్ మరియు పియర్స్ ఆపిల్స్ మరియు పియర్స్ అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు మనకు బాగా దొరుకుతాయి. ఫైబర్ సమృద్ధిగా ఉండే వీటివల్ల జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఎక్కువసేపు తృప్తిగా ఉంచుతుంది. ఇవి తింటే కూడా ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.వీా ఆహారంలో సీజనల్ పండ్లను చేర్చడం రుచిని మెరుగుపరచడమే కాకుండా మొత్తం ఆరోగ్యానికి కూడా తోడ్పడుతుంది.

# స్పోర్ట్స్ న్యూస్

## మరోసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన టీమిండియా మాజీ క్రికెటర్..



పశ్చిమ బెంగాల్‌ను 15 ఏళ్లు పాలించిన మమతా బెనర్జీకి 2026 అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో గట్టి షాక్ తగిలింది. భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించి.. దీదీ పాలనకు చరమగీతం పాడింది. అయితే బీజేపీ నుంచి ఎన్నికైన 200 మంది పైచిలుకు ఎమ్మెల్యేల్లో టీమిండియా మాజీ క్రికెటర్ అశోక్ దిండా కూడా ఒకరు. పూర్వ మిడ్నాపూర్ ప్రాంతంలోని మోయ్నా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి అశోక్ దిండా బీజేపీ ఎమ్మెల్యేగా మరోసారి ఎన్నికయ్యారు.అశోక్ దిండా.. తన సమీప ప్రత్యర్థి, టీఎంసీ అభ్యర్థి చందన్ మొండల్‌పై 14వేలకు పైగా ఓట్ల తేడాతో గెలిచారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో(2021) స్వల్ప తేడాతో విజయం సాధించిన దిండా.. ఈ సారి మంచి మెజారిటీతో గెలుపొందారు. 2021లో అన్ని ఫార్మాట్ల క్రికెట్‌కు వీడ్కోలు పలికిన అశోక్.. అదే ఏడాదిలో బీజేపీలో చేరి తొలిసారి ఎమ్మెల్యే అయ్యారు. ఇప్పుడు వరుసగా రెండోసారి విజయం సాధించడంతో.. బెంగాల్‌లో ఏర్పాటయ్యే బీజేపీ ప్రభుత్వంలో మంత్రిగా నియమితుడయ్యే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి.ఇదిలా ఉండగా, 42 ఏళ్ల అశోక్ దిండా.. 2009లో టీమిండియాలోకి అరంగేట్రం చేశారు. తన క్రికెట్ కెరీర్‌లో 13 వన్డేలు, 9 టీ20లు ఆడి 29 వికెట్లు తీశారు. కుడిచేతి మీడియం పేసర్ అయిన అశోక్ దిండా.. ఐపీఎల్ ద్వారా వెలుగులోకి వచ్చి భారత జట్టులో అవకాశాలు దక్కించుకున్నారు. ఐపీఎల్‌లో చాలా కాలం కేకేఆర్ తరపున ప్రాతినిధ్యం వహించారు. ఐపీఎల్ కెరీర్‌లో 78 మ్యాచులు ఆడి 69 వికెట్లు పడగొట్టారు. 2010లో ఆసియా కప్ గెలిచిన భారత జట్టులో సభ్యుడిగా ఉన్నారు. దేశవాళీ క్రికెట్‌లోనూ దిండా అద్భుత ప్రదర్శనలు చేశారు. బెంగాల్ తరపున ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 420 వికెట్లు, లిస్ట్ ఏ క్రికెట్‌లో 151 వికెట్లు పడగొట్టారు.

## ఆటకు డబ్బుతో సంబంధమే లేదు.. పంత్ ఆటతీరుపై ఎల్ఎస్‌జీ కోచ్ రియాక్షన్



ఐపీఎల్ 2026లో భాగంగా సోమవారం ముంబై ఇండియన్స్ చేతిలో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ 6 వికెట్ల తేడాతో ఓడిన సంగతి తెలిసిందే. ఎల్ఎస్‌జీ 228 పరుగుల భారీ స్కోర్ చేసినప్పటికీ.. దానిని డిఫెండ్ చేసుకోవడంలో తీవ్రంగా విఫలమైంది. పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో ఉన్న లఖ్‌నవూ ప్లే ఆఫ్స్ ఆశలు దాదాపు గల్లంతు అయినట్లే! ఇదిలా ఉంటే, లఖ్‌నవూ కెప్టెన్ రిషబ్ పంత్ ఈ సీజన్‌లో అటు కెప్టెన్‌గానూ, ఇటు బ్యాటర్‌గానూ అత్యంత పేలవ ప్రదర్శన చేస్తున్నాడు. బ్యాటర్‌గా 9 ఇన్నింగ్స్‌ల్లో 204 పరుగులు మాత్రమే చేయగా.. అతడి సారథ్యంలో లఖ్‌నవూ తొమ్మిది మ్యాచుల్లో కేవలం రెండింట్లోనే విజయం సాధించింది. గతేడాది వేలంలో పంత్‌ను లఖ్‌నవూ ఫ్రాంచైజీ రూ.27 కోట్ల రికార్డు ధరకు కొనుగోలు చేసింది. తాను పొందిన భారీ ధరకు పంత్ ఏమాత్రం న్యాయం చేయట్లేదంటూ సోషల్ మీడియాలో విమర్శలు వస్తున్న నేపథ్యంలో ఎల్ఎస్‌జీ కోచ్ జస్టిన్ లాంగర్ స్పందించాడు. పంత్‌కు మద్దతుగా నిలిచాడు.'రెండు రోజుల క్రితం ప్రాక్టీస్ మ్యాచ్‌లో పంత్ అద్భుతంగా ఆడాడు. సుమారు 30 బంతుల్లో 95 పరుగులు చేశాడు. ఆ ఇన్నింగ్స్ చూసి అతడు తిరిగి పుంజుకున్నాడని అనుకున్నాను. కానీ దురదృష్టవశాత్తు ఆ దూకుడును ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్‌లో కొనసాగించలేకపోయాడు. నిజాయతీగా చెప్పాలంటే ఆటకు డబ్బుతో ఏమాత్రం సంబంధం లేదు. నాయకత్వం అనేది ఒక కఠినమైన బాధ్యత. దాంతో పాటు ఎంతో ఒత్తిడి ఉంటుంది. జట్టు కోసం పంత్ ఎంతో ఒత్తిడిని భరిస్తున్నాడు. మా అందరిలాగే 98 శాతం సమయం అతడు చిరునవ్వుతోనే తన బాధ్యతను నిర్వర్తిస్తాడు. మిగిలిన 2 శాతం సమయం మాత్రం పరిస్థితి కాస్త కఠినంగానే ఉంటుంది. అయినప్పటికీ పంత్ తన ప్రయత్నాన్ని కొనసాగిస్తూనే ఉన్నాడు. కఠోరంగా శ్రమిస్తున్నాడు. ఈ సీజన్ ఆరంభంలో జట్టుకు విజయాన్ని అందించే ఒక అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అతడు నవ్వుతూ తనదైన శైలిలో దూకుడుగా ఆడినప్పుడు మాకు ఎంతో సంతోషంగా అనిపిస్తుంది. ఆ స్థాయి ప్రదర్శనకు అతడు ఎంతో దూరంలో లేడు. అత్యంత త్వరలోనే పంత్ ఫామ్‌లోకి వస్తాడు. ఆ నమ్మకం మాకుంది' అని జస్టిన్ లాంగర్ పేర్కొన్నాడు.

## 'కోహ్లీ, నాకు కాల్ చేయ్'.. ఛాలెంజ్ విసిరిన యూట్యూబర్

కొందరు సోషల్ మీడియాలో ఫేమస్ అయ్యేందుకు సెలబ్రిటీలను టార్గెట్‌గా చేసుకొని పలు రకాల వీడియోలు చేస్తుంటారు. ప్రముఖలపై ఆరోపణలు చేయడం, సవాళ్లు విసరడం వంటివి చేస్తుంటారు. అయితే ఇంకొందరు తాము అభిమానించే సెలబ్రిటీ దృష్టిలో పడేందుకు విచిత్రమైన వీడియోలు చేస్తుంటారు. తాజాగా ఓ యూట్యూబర్ టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ దృష్టిలో పడేందుకు ఓ వీడియో చేశాడు. అంతేకాక అందులో 'కాల్ చేయ్.. కోహ్లీ' అని తెలిపాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే..ప్రపంచ వ్యాప్తంగా ఐషో స్పీడ్(ఏుఠ్రీనీలిఔూవవట)గా పాపులరైన డారెన్ జాసన్ తాజాగా క్రికెట్ పిచ్‌పై తనదైన శైలిలో సందడి చేస్తూ అందరి దృష్టిని ఆకర్షించాడు. కరేబియన్ దీవుల్లో తీసిన ఒక వైరల్ వీడియోలో జాసన్ చాలా విచిత్రమైన బౌలింగ్ యాక్షన్‌తో వికెట్ తీయడం ఇప్పుడు నెట్టింట పెద్ద చర్చకు దారితీసింది. నిజానికి జాసన్ వేసిన బాల్ క్రికెట్ రూల్స్‌కు అనుగుణంగా లేకపోయినప్పటికీ అతను నేరుగా స్టంప్‌లను పడగొట్టిన తీరు చూసి నెటిజన్లు షాక్ అవుతున్నారు. ఈ వికెట్ తీసిన ఆనందంలో జాసన్.. స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీకే ఓ విషయం వెల్లడించాడు.'కోహ్లీ, నాకు కాల్ చేయి. ఐసీసీ, ముంబై క్రికెట్ టీమ్‌తో పాటు నువ్వు నాకు ఖచ్చితంగా కాల్ చేయాల్సిందే' అంటూ కేకలు వేస్తూ సందడి చేశాడు. నిజానికి కోహ్లీ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఖీఅః) తరపున ఆడుతున్నప్పటికీ, జాసన్ పొరపాటున ముంబై జట్టు పేరును ప్రస్తావించాడు. క్రికెట్‌పై పూర్తి అవగాహన లేకపోయినా, ఎలాగైనా కోహ్లీ దృష్టిలో పడాలనే లక్ష్యంతో అతను చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. నిజానికి అతడు విరాట్ కోహ్లీ వీరాభిమాని. 2024 టీ20 ప్రపంచ కప్‌లో కోహ్లీ ఔటైనప్పుడు కన్నీరు పెట్టుకోవడం చూస్తే అతని విరాట్ అంటే ఎంత అభిమానమో అర్థమవుతుంది.



## 'టెస్టు ప్లేయర్' అనే ముద్రను చెరిపేసుకోవడం గర్వంగా ఉంది: కేఎల్ రాహుల్



ఐపీఎల్ 2026లో ఢిల్లీ క్యాపిటల్స్ స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ అద్భుత ప్రదర్శనలతో అదరగొడుతున్నాడు. ఈ సీజన్‌లో 9 మ్యాచుల్లో 433 పరుగులు చేసి.. టోర్నీలో సెకండ్ లీడింగ్ స్కోరర్‌గా కొనసాగుతున్నాడు. పంజాబ్ కింగ్స్‌పై 67 బంతుల్లో 152 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. మొత్తంగా ఈ సీజన్‌లో రెండు హాఫ్ సెంచరీలు, ఒక భారీ శతకంతో కేఎల్ రాహుల్ సత్తా చాటాడు. తాజాగా జియో హాట్‌స్టార్ నిర్వహించిన 'సూపర్ స్టార్స్' కార్యక్రమంలో రాహుల్ పాల్గొని మాట్లాడాడు. ఒకప్పుడు తనను టీ20 ప్లేయర్‌గానే చూడలేదని, టెస్టు క్రికెటర్‌గా ముద్ర వేశారని పేర్కొన్నాడు.'పదేళ్ల క్రితం నేను టీ20 జట్టులో భాగం కావడానికి అన్ని విధాలుగా కష్టపడ్డా. నన్ను ఎప్పుడూ ఒక టీ20 ప్లేయర్‌గా పరిగణించలేదు. కనీసం ఒక మంచి వైట్ బాల్ క్రికెటర్‌గా కూడా గుర్తించలేదు. కేవలం టెస్టు ఆటగాడిగా ముద్ర వేశారు. దాని నుంచి బయటకు వచ్చి పరిమిత ఓవర్ల క్రికెట్‌లో నా ఆటను మెరుగుపరుచుకుని ఈ స్థాయికి చేరుకోవడం నిజంగా గర్వకారణం. ఈ ప్రయాణంలో కొన్ని తప్పులు చేశాను. అలాగే ఇంకా కొన్ని విషయాల్లో మెరుగవ్వాలి. కానీ, నేను గర్వపడే విషయం ఏంటంటే.. ఆడిన ప్రతి మ్యాచులోనూ నా అత్యుత్తమ ప్రదర్శన కనబర్చాను. టీ20 క్రికెట్ గత మూడేళ్లలో చాలా మారింది. ముఖ్యంగా పవర్ ప్లేలోనే మ్యాచ్ దిశ నిర్ణయమవుతోంది. తొలి ఆరు ఓవర్లలో దూకుడుగా ఆడాలని మా జట్టు మేనేజ్‌మెంట్ స్పష్టంగా చెప్పింది. నేను ప్రస్తుతం అదే పాటిస్తున్నా. అయితే క్రీడల్లో ఎల్లప్పుడూ అన్నీ మనకు అనుకూలంగా జరగవు. దాన్ని తేలికగా తీసుకుని ఈ ప్రయాణాన్ని ఆస్వాదించాలి. నేను గెలిచినా, ఓడినా బ్యాలెన్స్‌డ్‌గా ఉండటానికి ప్రయత్నిస్తా. నేను సాధించని వాటి గురించి నిరాశగా అనిపిస్తే సాధించిన వాటిని గుర్తుచేసుకుంటా. నేను మరికొంత కాలం ఆడగలను. కాబట్టి అత్యుత్తమంగా ఆడేందుకు ప్రయత్నిస్తా. ఎన్ని ట్రోఫీలు గెలవగలనో చూస్తాను' అని కేఎల్ రాహుల్ వివరించాడు.


## లఖ్‌నవూ మ్యాచ్‌లో హార్దిక్ ఆడకపోవడానికి కారణం అదే: రికెల్టన్




ఐపీఎల్ 2026 సీజన్‌లో ముంబై ఇండియన్స్ పేలవ ప్రదర్శన చేస్తోంది. ముంబై కెప్టెన్ హార్దిక్ పాండ్య తీరే ఈ వైఫల్యానికి కారణమని అభిమానులు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో నిన్న( సోమవారం) లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌కు హార్దిక్ దూరం కావడం హాట్ టాపిక్‌గా మారింది. టాస్ వేయడానికి ముందు వరకు కూడా హార్దిక్ ఆడతాడని అంతా భావించారు. కానీ, అకస్మాత్తుగా సూర్యకుమార్ యాదవ్ టాస్ కోసం గ్రౌండ్‌లోకి రావడంతో అభిమానులంతా షాకయ్యారు. అయితే లఖ్‌నవూతో మ్యాచ్‌కు హార్దిక్ ఎందుకు దూరమయ్యాడనే విషయాన్ని ముంబై ఓపెనర్ రికెల్టన్ వెల్లడించాడు.రికెల్టన్ మీడియాతో మాట్లాడుతూ.. 'వెన్ను, కండరాల నొప్పులతో బాధపడుతున్నందువల్ల లఖ్‌నవూతో మ్యాచ్‌కు హార్దిక్ దూరమయ్యాడు. అతడు మళ్లీ ఎప్పుడు ఆడతాడు అనే విషయం నాకు తెలియదు. అతనికి వెన్ను కండరాల నొప్పులు ఉన్నాయని మ్యాచ్‌కి కాసేపు ముందే నాకు తెలిసింది. అతడి గాయం తీవ్రతకు సంబంధించి పూర్తి సమాచారం నా దగ్గర లేదు. ప్రస్తుతం అతనికి ఎలా వుందో కూడా నాకు కచ్చితంగా తెలియదు. కానీ, ఆర్సీబీతో సమయానికి హార్దిక్ కోలుకుని మాతో వస్తాడని నమ్మకంగా చెప్పగలను' అని రికెల్టన్ తెలిపాడు.అలానే రోహిత్‌తో కలిసి బ్యాటింగ్ చేయడంపై రికెల్టన్ సంతోషం వ్యక్తంచేశాడు. రోహిత్ అద్భుతమైన ఆటగాడని, తమ మధ్య మంచి అనుబంధం ఉందని తెలిపాడు. రోహిత్‌తో కలిసి మళ్లీ క్రీజులోకి వెళ్లడం చాలా సంతోషంగా అనిపించిందని, రీ ఎంట్రీలో అంత స్వేచ్ఛగా, అలవోకగా ఆడిన తీరు నిజంగా చాలా ప్రత్యేకమైనదని రికెల్టన్ వెల్లడించాడు. రోహిత్ ఆడిన కొన్ని షాట్లను కలలో కూడా ఊహించలేనని రికెల్టన్ వివరించాడు.మే 10న రాయ్‌పూర్‌లో ఆర్సీబీతో ముంబై ఇండియన్స్ తలపడనుంది. ఇప్పటి వరకు ఆడిన 10 మ్యాచ్‌ల్లో ఏడు ఓడగా.. కేవలం మూడు మ్యాచుల్లో ముంబై విజయం సాధించింది. నిన్న లఖ్‌నవూతో జరిగిన మ్యాచ్‌కు ముంబై స్టార్ ప్లేయర్ రోహిత్ శర్మ అందుబాటులోకి వచ్చాడు. అంతేకాక ఎల్ఎస్‌జీ బౌలర్లపై విరుచుకుపడి.. 44 బంతుల్లోనే 84 పరుగులు చేశాడు. రికెల్టన్ 32 బంతుల్లో 83 పరుగులతో చెలరేగిపోయాడు.

## ఐపీఎల్ 2026: ముంబై చేతిలో ఓటమిపై స్పందించిన పంత్..

ఐపీఎల్ 2026లో భాగంగా లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ పరాజయాల పరంపర కొనసాగుతోంది. నిన్న(సోమవారం) వాంఖడే స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌తో 6 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. 228 పరుగుల భారీ స్కోరు చేసినా లఖ్‌నవూ విజయం సాధించలేకపోయింది. ముంబై చేతిలో ఓడిపోవడంపై లఖ్‌నవూ కెప్టెన్ రిషభ్ పంత్ స్పందించాడు. ఆరంభంలోనే ధాటిగా ఆడినప్పటికీ.. చివర్లలో కొన్ని పరుగులు తక్కువగా చేశామని పేర్కొన్నాడు.మ్యాచ్ అనంతరం రిషబ్ పంత్ మాట్లాడుతూ.. 'మేము ప్రారంభించిన ఇన్నింగ్స్ తీరు చూస్తే ఇంకా ఎక్కువ పరుగులు చేసి ఉండాల్సింది.ఈ మ్యాచ్ ప్రారంభంలో మాకు కొన్ని మంచి సంకేతాలు కనిపించాయి. మా కుర్రాళ్లు స్వేచ్ఛగా ఆడారు. కానీ, చివర్లో ముంబై బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారు. ఎందుకంటే వాళ్లకి ఇలాంటి క్లిష్ట పరిస్థితులు అలవాటు. ఈ పిచ్‌పై 220-230 పరుగులు ఈజీగా చేయొచ్చు. మేము10-15 పరుగులు తక్కువ చేశాం' అని తెలిపాడు.'మా బౌలర్లు బాగానే బౌలింగ్ చేశారు. మా ఓటమికి వారిని కారణంగా చూపలేను. మా జట్టుకు కాస్త అదృష్టం కూడా తోడు కావాలి. నేను చెప్పదలుచుకున్న ఏకైక విషయం ఇదే. అదృష్టం కలిసి రావాలంటే దైవానుగ్రహం ఉండాలి. కొంచెం అదృష్టం కలిసివస్తే మా జట్టు పరిస్థితులు అనుకూలిస్తాయని, చివరి నిమిషంలో పుంజుకుంటాము. అలానే గెలుపు కోసం మా వైపు నుంచి కూడా మరింత కృషి అవసరం' అని పంత్ పేర్కొన్నాడు.






# 94 ఏళ్ల వయసులో సింగీతం మెగాఫోన్

## సింగ్ గీతం మూవీతో మళ్లీ సత్తా చాటేందుకు రెడీ




భారతీయ సినీ చరిత్రలో అద్భుత ప్రయోగాలు చేసిన దిగ్గజ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు, 94 ఏళ్ల వయసులో మళ్ళీ మెగాఫోన్ పట్టి సరికొత్త మ్యాజిక్ చేసేందుకు సిద్ధమయ్యారు. ఆయన దర్శకత్వం వహించడమే కాకుండా కీలక పాత్రలో నటించిన చిత్రం 'సింగ్ గీతం'. ఈ సినిమా టీజర్‌ను తాజాగా చిత్ర యూనిట్ విడుదల చేసింది. 'కల్కి 2898 ' దర్శకుడు నాగ్ అశ్విన్ ఈ చిత్రానికి సమర్పకుడిగా వ్యవహరిస్తుండటం విశేషం. టీజర్ చూస్తుంటే ఒక వైవిధ్యమైన కథాంశంతో, సంగీత ప్రాధాన్యత ఉన్న చిత్రంగా ఇది కనిపిస్తోంది. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ దేవి శ్రీ ప్రసాద్ ఈ చిత్రానికి అద్భుతమైన నేపథ్య సంగీతాన్ని అందించారు. జూన్ 11వ తేదీన ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ వయసులో కూడా ఆయనలోని ఉత్సాహం చూసి సినీ ప్రముఖులు మరియు అభిమానులు ఆశ్చర్యపోతున్నారు.


# నార్త్ మార్కెట్‌పై రామ్ చరణ్ దాడి.. పెద్దితో హిస్టరీ క్రియేట్ చేయాలని ప్లాన్

పాన్ ఇండియా స్టార్ రామ్ చరణ్ హీరోగా, దర్శకుడు బుచ్చిబాబు సాన తెరకెక్కిస్తున్న భారీ ప్రాజెక్ట్ పెద్ది ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. బాలీవుడ్ స్టార్ జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమా, కేవలం కాస్టింగ్ వల్లే కాదు, రిలీజ్ స్ట్రాటజీ కారణంగా కూడా ప్రత్యేక దృష్టిని ఆకర్షిస్తోంది. ముఖ్యంగా జియో స్టూడియోస్ ఈ సినిమాను నార్త్ మార్కెట్‌లో గ్రాండ్‌గా రిలీజ్ చేయడానికి రూపొందిస్తున్న ప్లాన్ ఇప్పుడు ట్రేడ్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. సౌత్ మార్కెట్‌లో ఇప్పటికే బలమైన స్థానం సంపాదించుకున్న రామ్ చరణ్, ఇప్పుడు నార్త్ ఇండియాలో తన మార్కెట్‌ను మరింత విస్తరించాలనే టార్గెట్‌తో ముందుకెళ్తున్నట్లు తెలుస్తోంది. ఈ స్ట్రాటజీలో అత్యంత ఆసక్తికర అంశం నార్త్ ఇండియాలో ప్రీమియర్ షోలు ప్లాన్ చేయడమే. సాధారణంగా ప్రీమియర్స్ అనేవి తెలుగు రాష్ట్రాల్లోనే ఎక్కువగా కనిపించే ట్రెండ్. కానీ పెద్ది కోసం ఈ సౌత్ స్టైల్ రిలీజ్ కల్చర్‌ను నార్త్ మార్కెట్‌లోకి తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతుండటం విశేషం. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, రిలీజ్‌కు ముందు రాత్రే మల్టీప్లెక్సుల్లో పెద్దికి సంబంధించిన స్పెషల్ ప్రీమియర్స్ ఏర్పాటు చేయాలని ప్లాన్ చేస్తున్నారట. ఇది కేవలం కలెక్షన్స్ పెంచడానికి మాత్రమే కాదు, ఫ్యాన్స్ హైప్‌ను పీక్స్‌కి తీసుకెళ్లే స్ట్రాటజీగా కూడా భావిస్తున్నారు. సోషల్ మీడియాలో ముందే పాజిటివ్ టాక్ వస్తే, అదే డే 1 ఓపెనింగ్స్‌పై భారీ ప్రభావం చూపుతుందనే అంచనాలున్నాయి. తెలుగు వెర్షన్‌పై ఆసక్తి! ంటలవతీబితిబవఎవనిబి ఇదే సమయంలో, థియేటర్ కౌంట్ విషయంలో కూడా పెద్ది భారీ టార్గెట్ ను పెట్టుకుంది. హైయెస్ట్ నెంబర్ ఆఫ్ స్క్రీన్స్‌లో పెద్ది సినిమాను రిలీజ్ చేయాలని జియో స్టూడియోస్ ప్లాన్ చేస్తోందని టాక్. భారీ స్థాయిలో స్క్రీన్ కౌంట్ పెరిగితే, మొదటి రోజు కలెక్షన్స్‌పై నేరుగా ప్రభావం ఉంటుందని ట్రేడ్ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోరామ్ చరణ్ గత సినిమాల ఓపెనింగ్స్‌ను మించి, డే1 రికార్డ్స్ సెట్ చేసే అవకాశముందనే ఇండస్ట్రీ బజ్ వినిపిస్తోంది. అదేవిధంగా, ఈ సినిమా టాలీవుడ్ వర్సెస్ బాలీవుడ్ బాక్సాఫీస్ పోటీలో మరో కీలక ఘట్టంగా మారే అవకాశముంది. ఇటీవల సౌత్ సినిమాలు నార్త్ మార్కెట్‌లో బలంగా నిలబడుతున్న తరుణంలో, పెద్ది ఆ ట్రెండ్‌ను మరింత బలోపేతం చేస్తుందా అన్నది ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా ప్రీమియర్ షోలు, భారీ రిలీజ్, పాన్ ఇండియా ప్రమోషన్స్.. అన్నీ కలిపి బాలీవుడ్ మార్కెట్‌లో టాలీవుడ్ స్థాయిని మరింత పెంచే అవకాశం ఉందని విశ్లేషణలు సూచిస్తున్నాయి. మొత్తానికి, పెద్ది కేవలం ఒక సినిమాగా మాత్రమే కాకుండా, ఒక కొత్త రిలీజ్ మోడల్‌ను పరీక్షించే ప్రాజెక్ట్‌గా మారుతోంది. నార్త్ ఇండియాలో ప్రీమియర్ షోలు నిర్వహించడం సక్సెస్ అయితే, ఫ్యూచర్ లో ఇతర టాలీవుడ్ సినిమాలు కూడా ఇదే మార్గాన్ని అనుసరించే అవకాశం ఉంది. అలా జరిగితే, ఇది ఇండస్ట్రీలో కొత్త ట్రెండ్‌కు శ్రీకారం చుడుతుంది.




# బ్యాక్ టు బ్యాక్ షూట్స్.. ప్రభాస్ స్ట్రాటజీ వెనుక అసలు ప్లాన్ ఇదేనా?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మరోసారి తన వర్క్ కమిట్‌మెంట్‌తో ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారారు. ప్రభాస్ తన ఫ్యాన్స్ అందరూ సంబరపడేలా, అతను మళ్లీ సెట్స్‌లోకి అడుగుపెట్టారు. మే 4 నుంచి కల్కి 2898ంఆ షూట్ మళ్లీ తిరిగి మొదలవుతుండగా, మే 7 వరకు ఈ షార్ట్ షెడ్యూల్‌లో ప్రభాస్ పాల్గొననున్నారు. కేవలం నాలుగు రోజుల ఈ షెడ్యూల్ పూర్తవగానే, మే 10 నుంచి స్పిరిట్ షూట్‌లో జాయిన్ అవ్వనున్నారు. ఈ వేగవంతమైన మార్పులు, గ్యాప్ లేకుండా కొనసాగుతున్న షూటింగ్ షెడ్యూల్స్ ఇప్పుడు ప్రభాస్ డెడికేషన్‌పై కొత్త చర్చలకు దారి తీస్తున్నాయి. పెద్దితో హిస్టరీ క్రియేట్ చేయాలని ప్లాన్ రీసెంట్ టైమ్ లో పెద్ద స్టార్ హీరోలు సినిమా, సినిమాకీ మధ్య గ్యాప్ తీసుకోవడం సాధారణంగా మారిన తరుణంలో, ప్రభాస్ మాత్రం విభిన్న దృక్పథంతో ముందుకు సాగుతున్నారు. ఒక సినిమా పూర్తయ్యేలోపు మరో సినిమాను స్టార్ట్ చేయడం కాకుండా, ఒకేసారి రెండు భారీ ప్రాజెక్ట్‌లను బ్యాలెన్స్ చేస్తూ ముందుకు వెళ్లడం అతని స్ట్రాటజీగా కనిపిస్తోంది. ఇది కేవలం షూటింగ్ షెడ్యూల్స్‌ను ఫాలో అవ్వడమే కాదు, మార్కెట్‌లో తన ప్రెజెన్స్‌ను నిరంతరం కొనసాగించే ప్లాన్‌గా కూడా విశ్లేషకులు చూస్తున్నారు. ముఖ్యంగా పాన్ ఇండియా మార్కెట్‌లో స్టార్ విలువను నిలబెట్టుకోవాలంటే, కంటెంట్‌తో పాటు కన్సిస్టెంట్ విజిబిలిటీ కూడా కీలకమని ఈ నిర్ణయాలు సూచిస్తున్నాయి. కల్కి 2898ంఆ వంటి భారీ సై-ఫై ప్రాజెక్ట్ ఒకవైపు, స్పిరిట్ వంటి ఇంటెన్స్ కమర్షియల్ సినిమా మరోవైపు.. ఈ రెండు సినిమాలు జానర్ పరంగా పూర్తిగా భిన్నంగా ఉండటం గమనార్హం. ఒకదాంట్లో ఫ్యూచరిస్టిక్ విజన్, విజువల్ గ్రాండియర్ ఉంటే, మరోదాంట్లో మాస్, ఇంటెన్సిటీ, ఎమోషనల్ డ్రామా ఉండబోతోంది. ఇలాంటి కాంట్రాస్ట్ ఉన్న ప్రాజెక్ట్‌లను ఒకేసారి హ్యాండిల్ చేయడం మామూలు విషయం కాదు. అయితే, ప్రభాస్ ఈ ఛాలెంజ్‌ను స్వీకరించి ముందుకు సాగడం అతని ప్రొఫెషనల్ కమిట్‌మెంట్‌ను స్పష్టంగా చూపిస్తోంది. అయితే ఈ బ్యాక్ టు బ్యాక్ షూట్స్ వెనుక ఉన్న ఫిజికల్ మరియు మెంటల్ డిమాండ్స్ కూడా తక్కువవి కావు. షార్ట్ షెడ్యూల్స్, హెవీ సీన్స్, డిఫరెంట్ క్యారెక్టర్ మూడ్స్.. ఇవన్నీ కలిపి ఒక నటుడిపై భారీ ఒత్తిడిని సృష్టిస్తాయి. అయినప్పటికీ, ప్రభాస్ ఈ ప్రెజర్‌ను మేనేజ్ చేస్తూ, తన ఫిట్‌నెస్ మరియు టైమ్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఈ విషయంలో అతని ప్రొఫెషనలిజం, ప్లానింగ్ ను మెచ్చుకోవాల్సిందే. మొత్తానికి, ప్రభాస్ ప్రస్తుతం అనుసరిస్తున్న ఈ స్ట్రాటజీ కేవలం షూటింగ్ షెడ్యూల్స్‌కు పరిమితం కాదు. ఇదొక పెద్ద మార్కెట్ గేమ్ ప్లాన్. పాన్ ఇండియా స్థాయిలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేయడానికి, నిరంతరంగా ప్రేక్షకుల ముందుకు రావాలనే లక్ష్యంతో తీసుకున్న నిర్ణయంగా ఇది కనిపిస్తోంది. ప్రభాస్ షూటింగ్ ప్లాన్స్ తెలుసుకున్న అతని ఫ్యాన్స్ డార్లింగ్ ఈజ్ బ్యాక్ అనే హ్యాష్ టాగ్ ను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు.









# విశ్వంభరలో త్రిష లుక్ వైరల్.. విజువల్ వండర్‌లో ఎమోషనల్ కోర్ ఆమెదేనా?

మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తున్న సోషియో ఫాంటసీ ఎపిక్ విశ్వంభర నుంచి వచ్చిన తాజా అప్డేట్ ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. త్రిష కృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా విడుదలైన ఆమె క్యారెక్టర్ లుక్ పోస్టర్ కేవలం విజువల్‌గా మాత్రమే కాకుండా కథపై కూడా ఆసక్తిని పెంచేలా ఉంది. ట్రెడిషనల్ లుక్‌లో డివైన్ ఔరాతో కనిపించిన త్రిష, ఈసారి కేవలం గ్లామర్ రోల్‌కే పరిమితం కావడం లేదని క్లియర్ సంకేతాలు ఇస్తోంది. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం ఈ సినిమాలో త్రిష పోషించిన అవని క్యారెక్టర్ కథలో కీలక మలుపులు తీసుకొచ్చే కోర్ ఎలిమెంట్‌గా ఉండనుందని తెలుస్తోంది. అంటే, ఈ సినిమా నెరేషన్ మొత్తం ఈ పాత్ర చుట్టూనే తిరిగే అవకాశం ఉందని టాక్ వినిపిస్తోంది. ఇదే పాయింట్ ఇప్పుడు ఈ ప్రాజెక్ట్‌కు ప్రధాన బలంగా మారుతోంది. ఇప్పటివరకు త్రిష చేసిన పాత్రలతో పోలిస్తే అవని పాత్రలో ఎక్కువ డెప్త్, ఎమోషనల్ వెయిట్ ఉండబోతుందని సమాచారం. కేవలం స్క్రీన్ ప్రెజెన్స్ మాత్రమే కాదు, కథను ముందుకు నడిపించే డ్రైవింగ్ ఫోర్స్‌గా ఆమె పాత్ర ఉండనుండటంతో, ఇది ఆమె కెరీర్‌లో ఒక టర్నింగ్ పాయింట్ అవుతుందా అన్న చర్చ మొదలైంది. గత కొన్నేళ్లుగా సెలెక్టివ్ ప్రాజెక్ట్స్‌తో ముందుకు సాగుతున్న త్రిషకు ఈ సినిమా స్ట్రాంగ్ కంబ్యాక్‌గా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా పాన్ ఇండియా స్థాయిలో రీచ్ ఉన్న ఈ ప్రాజెక్ట్‌లో పవర్‌ఫుల్ రోల్ దక్కడం, ఆమెను మళ్లీ టాప్ లీగ్‌లో నిలబెట్టే ఛాన్స్‌గా ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు, చిరంజీవి- త్రిష కాంబినేషన్ కూడా ఈ సినిమాకు మరో ముఖ్యమైన హైలైట్‌గా నిలుస్తోంది. గతంలో ఈ జంటకు మంచి ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ ఉండగా, ఇప్పుడు సోషియో ఫాంటసీ బ్యాక్‌డ్రాప్‌లో వారి పాత్రలు ఎలా డిజైన్ చేయబడ్డాయో అన్నది ఆసక్తికరంగా మారింది. ఒకవైపు మెగాస్టార్ భారీ ఇమేజ్, మరోవైపు కథలో కీలక పాత్రలో త్రిష.. ఈ ఇద్దరి ట్రాక్ సినిమా ఎమోషనల్ కోర్‌ను ఎలా నిర్మిస్తుందో చూడాలి. పైగా డైరెక్టర్ వశిష్ట మల్లిడి ఈ కథను విజువల్‌గా కూడా నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్లే ప్రయత్నంలో ఉన్నారు. హాలీవుడ్ స్థాయి వీఎఫ్‌ఎక్స్ స్టూడియోలు పని చేస్తున్న ఈ ప్రాజెక్ట్, విజువల్‌గా కూడా విజువల్ వండర్ గా నిలిచే అవకాశాలున్నాయని టాక్. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో వేగంగా కొనసాగుతోంది. భారీ బడ్జెట్‌తో యువీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్, టాలీవుడ్‌లో నెవర్ బిఫోర్ రేంజ్ ను ప్రేక్షకులకు అందించాలనే టార్గెట్ తో రూపొందుతోంది. మేకర్స్ ఇప్పుడు పర్ఫెక్ట్ రిలీజ్ డేట్‌ను ఫైనలైజ్ చేసే పనిలో ఉన్నారు. మరోవైపు, త్రిష లుక్ సోషల్ మీడియాలో ఇప్పటికే వైరల్ అవుతూ, ఫ్యాన్స్ నుంచి పాజిటివ్ రెస్పాన్స్ ను అందుకుంటోంది.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**